2లో


ముచ్చటగా మూడవసారి మోడీ ప్రధాని కావడం ఖాయం:ఈటల

PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

2లో


కాంగ్రెస్ బోనస్.. పెద్ద బోగస్.. మండిపడ్డ హరీశ్‌రావు

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 143 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 21 మే 2024



### రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు

# సోనియా గాంధీ..

## - కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు

**హైదరాబాద్,మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** జూన్ 2న జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీని ఆహ్వానించాలని తెలంగాణ మంత్రివర్గం నిర్ణయించింది. ఈరోజు (సోమవారం) మధ్యాహ్నం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. దాదాపు నాలుగు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు.

**వడ్లకు రూ.500 బోనస్...**

రాష్ట్ర అవతరణ వేడుకలు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ధాన్యం సేకరణ బాధ్యతలను ఆయా జిల్లాల కలెక్టర్లకు అప్పగిస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రైతులకు నష్టం వాటిల్లకుండా చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.తడిచిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనాలని క్యాబినెట్ నిర్ణయించింది. అలాగే సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. నకిలీ విత్తనాలు అమ్మేవారిపై కఠిన చర్యలు వివరాలు 2లో

### ఒడిశాలో తొలిసారి

# రానున్న బీజేపీ

## ■ ప్రధాని మోడీ జోస్యం



**కటక్,మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఒడిశా లోని బిజూ జనతాదళ్ ప్రభుత్వం రాష్ట్రానికి ఎలాంటి అభివృద్ధి చేయలేదని, కేవలం ల్యాండ్ మాఫియా, ఇసుక మాఫియా, బొగ్గు మాఫియా, మైనింగ్ మాఫియాలను మాత్రమే ఇచ్చిందని ప్రధాని నరేంద్రమోడీ తీవ్రంగా ఆరోపించారు. రాష్ట్రంలో తొలిసారి బీజేపీ ముఖ్యమంత్రిని ఎన్నుకోవడం ద్వారా ప్రజలు కొత్త చరిత్రను సృష్టించబోతున్నారని ఆయన జోస్యం చెప్పారు. కటక్‌లో సోమవారం జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడారు. రాష్ట్రంలో హంగ్ అసెంబ్లీ వస్తుందని మీడియా చెబుతోందని, కానీ అది నిజం కాదన్నారు. " మహిళలు పెద్ద సంఖ్యలో ఇక్కడకు విచ్చేశారు.మొదటిసారి ప్రజల్లో ఎంతో ఉత్సుకత కనిపిస్తోంది. 25 ఏళ్ల తర్వాత కనిపిస్తున్న ఈ ఉత్సాహం చూస్తుంటే ఒడిశా కొత్త చరిత్రను సృష్టించడం ఖాయమైనట్టే. జూన్ 10న ఒడిశాలో బీజేపీ తొలి ముఖ్య మంత్రి ప్రమాణస్వీకారం చేయడం తథ్యం. మీ అందరి ఆశీస్సులతో మోడీ ప్రభుత్వం ఢిల్లీలో మూడోసారి ప్రమాణ స్వీకారం చేస్తుంది" అని మోడీ అన్నారు. వివరాలు 2లో

# కేజ్రీ జ్యుడీషియల్

# కస్టడీ కోరిన ఇడి

## - జూన్ 2న లొంగిపోనున్న ఢిల్లీ సిఎం



**న్యూఢిల్లీ,మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఎక్సైజ్ పాలసీతో ముడిపడిన మనీ లాండరింగ్ కేసులో జూన్ 2న ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ లొంగిపోయిన తరువాత ఆయన జ్యుడీషియల్ కస్టడీ పొడిగించాలని ఇడి సోమవారం కోరింది. జూన్ 2న కేజ్రీవాల్ లొంగిపోయినప్పుడు ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ కోరుతూ ఇడి, సిబిఐ ప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా ముందు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ఒక అర్జీ దాఖలు చేసింది. ఇంతకు ముందు మంజూరైన జ్యుడీషియల్ కస్టడీ గడువు సోమవారం ముగిసిందని ఇడి తెలిపింది.సుప్రీం కోర్టు ఉత్తర్వును పురస్కరించుకుని కేజ్రీవాల్ జూన్ 1 వరకు మధ్యంతర బెయిల్‌పై ఉన్నారు. జూన్ 2న లొంగిపోవాలని ఆయనను సుప్రీం కోర్టు ఆదేశించింది. ఇది ఇలా ఉండగా, కేజ్రీవాల్‌పై, సహ నిందితురాలు భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నాయకురాలు కె కవితపై కేసులో విచారణ జరపడానికి వారికి వ్యతిరేకంగా తగినన్ని సాక్షాధారాలు ఉన్నాయని ఇడి కోర్టులో తెలిపింది. ఆ ఇద్దరు రాజకీయ నేతలపై దాఖలు చేసిన అనుబంధ చార్జిషీట్లకు మద్దతుగా ఇడి తన వాదనలు వినిపించింది. చార్జిషీట్లను పరిగణనలోకి తీసుకునే విషయంలో ఇడి వాదనలను న్యాయమూర్తి మంగళవారం విచారణ కొనసాగిస్తారు.

# కవిత రిమాండ్ పొడిగింపు



**హైదరాబాద్,మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీ మద్యం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడిషియల్ రిమాండ్ పొడిగించారు. నేటితో కవిత రిమాండ్ ముగియడంతో ఆమెను రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. ఈ సందర్భంగా సీబీఐ కేసులో జూన్ 3వ తేదీ వరకు కవిత రిమాండ్‌ను పొడిగిస్తూ జడ్జి కావేరి బవేజా ఉత్తర్వులు జారీ చేశారు.

# విద్యావంతులు మేల్కొనండి: కేటిఆర్



**హైదరాబాద్/ఇల్లందు,మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** పచ్చి అబద్దాలు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యావంతులు కర్రుకాల్చి వాత పెట్టాలని పిలుపు ఇచ్చారు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్. విద్యావంతులు ఉదాసీనంగా ఉంటే మరిన్ని అబద్దాలాడుతూ, అసలు హామీలే ఇవ్వలేదని అంటారని హెచ్చరించారు.ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో నేడు ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డికి మద్దతుగా కెటిఆర్ ప్రసంగిస్తూ, ప్రభుత్వ ఉద్యోగ నియామకాలపై రేవంత్ సర్కార్ పచ్చి అబద్దాలాడుతున్నారని మండిపడ్డారు. పెళ్లి కాలేదంట.. సంసారం అయిపోయి పిల్లలు పుట్టింద్రంటా అని విమర్శించారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలను తాను ఇచ్చానని రేవంత్ అబద్ధపు ప్రచారం చేసుకుంటున్నారని కేటీఆర్ మండిపడ్డారు. మొదటి ఏడాదిలోపే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని రేవంత్ హామీ ఇచ్చిండు. ఇప్పటి వరకు వివరాలు 2లో

### ఫెడెక్స్ పేరుతో వచ్చే

# కాల్స్‌ను నమ్మొద్దు..

## - ప్రజలకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సూచన



**హైదరాబాద్,మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల ఫెడెక్స్ కొరియర్ పేరుతో చాలా మందికి కాల్స్ వస్తున్నాయి. ఆధార్ నెంబర్‌తో పార్సిల్ వచ్చిందని.. అందులో అక్రమంగా రవాణా చేస్తున్న మాదక ద్రవ్యాలు పట్టుబడ్డాయని భయాందోళనకు గురి చేస్తున్నారు. డ్రగ్స్ రవాణా కేసులో శిక్షలు కఠినంగా ఉంటాయని.. కేసుల నుంచి తప్పించుకునేందుకు రూ.లక్షల్లో డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఇలా ఎందరో సైబర్ నేరగాళ్ల బారినపడి లక్షల్లో సొత్తును నష్టపోయారు.ఈ క్రమంలో తెలంగాణ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ప్రజలకు కీలక సూచనలు చేశారు. ఫెడెక్స్ పార్సిల్స్ పేరుతో వచ్చే మోసపూరిత కాల్స్‌ని నమ్మొద్దని.. పోలీసులమని చెప్పగానే భయపడి డబ్బులు ఇవ్వొద్దని చెప్పారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా అనుమానం వచ్చినా.. మోసపోయినా వెంటనే 1930 నంబర్‌కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.అయితే, సైబర్ నేరగాళ్ల బారినపడ్డ వారిలో ఎక్కువ మంది విద్యావంతులే ఉండడం ఆందోళనకరమన్నారు. సైబర్ నేరగాళ్లు మోసాలకు కొత్త కొత్త వాటిని ఎంచుకుంటున్నారన్నారు. ఇంతకు ముందు ఓటీపీ, వివరాలు 2లో

### సన్న వడ్లకే


# రూ.500 బోనస్..

## - ప్రకటించిన మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** వచ్చే సీజన్ నుంచి సన్న వండ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలో సోమవారం రాష్ట్ర మంత్రి మండలి సమావేశమైంది. అనంతరం సమావేశం నిర్ణయాలను మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మీడియాకు వివరించారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ఈ సీజన్‌లో 36 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటికే కొనుగోలు చేశామన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన మూడురోజుల్లోపే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేశామన్నారు. ఎమ్మెస్పీ ధరకే తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. వచ్చే సీజన్ నుంచి సన్న వడ్లకు క్వింటాకు రూ.500 ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. నకిలీ విత్తనాల అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా వివరాలు 2లో

## వానలే.. వానలు నైరుతి వచ్చేసింది..

2లో


## రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు సోనియా గాంధీ..

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు.

### ఎన్డీఎస్ఏ నివేదిక ఆధారంగానే చర్యలు..

అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా ప్రభుత్వ పాఠశాలలను నడపాలని నిర్ణయించాం. కాళేశ్వరం ప్రాజెక్టు మరమత్తులపై కూడా క్యాబినెట్ సమావేశంలో చర్చించారు. మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ ఇచ్చిన మధ్యంతర రిపోర్టుపై చర్చించినట్లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎన్డఎస్ఏ సూచనలకు అనుగుణంగా వ్యవహరిస్తామని చెప్పారు. వర్షాకాలంలో గేట్లు తెరిచి ఉంచాలని.. ఒక్క చుక్క నీరు కూడా నిల్వ ఉండకూడదని ఎన్డీఎస్ఏ సూచించిందని మంత్రి పొంగులేటి తెలిపారు.

## ఒడిశాలో తొలిసారి రానున్న బీజేపీ

(మొదటి పేజీ తరువాయి)

ఒడిశాలోని అధికార బీజేడీ ప్రభుత్వంపై మోడీ విరుచుకుపడుతూ , కటక్ ప్రజల సమస్యలు బీజేడీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కటక్ చుట్టూ నదులున్నా, తాగునీటి సమస్య ఉందని, ట్యాపుల ద్వారా నీళ్లు ఇవ్వాలని తాను కోరుకున్నప్పటికీ వాళ్లు అడ్డుకున్నారని ఆరోపించారు.బీజేడీ తప్పిదాలను ఈ ఎన్నికల్లో ప్రజలు శిక్షించబోతున్నారని, బీజేడీ ప్రభుత్వం తప్పిదాలు, ప్రజలను లూటీ చేయడం పూర్తిగా ఈ ఎన్నికల్లో బయటపడ్డాయని చెప్పారు. బీజేడీ అవినీతితో యువత బాగా నష్టపోయిందని, వలసలు పోతున్నారని, పెట్టుబడులకు అవసరమైన వాతావరణాన్ని ప్రభుత్వం సృష్టించడం లేదని, ప్రతి రంగాన్ని ఆక్రమించిన మాఫియా ఇక్కడకు ఎలాంటి పోటీని అనుమతించడం లేదని అన్నారు. రాష్ట్రాన్ని ధ్వంసం చేసిన వారందరినీ ఈ ఎన్నికల్లో శిక్షించాలని పిలుపునిచ్చారు.

## విద్యావంతులు మేల్కొనండి: కేటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఒక్క నోటిఫికేషన్ కూడా కొత్తగా ఇవ్వలేదు. కానీ 30 వేల ఉద్యోగాలు ఇచ్చాను అంటున్నాడు. ఒక ఉద్యోగం ఇవ్వాలంటే నోటిఫికేషన్, పరీక్ష, ఇంటర్వ్యూ జరిగిన తర్వాత నియామకం పత్రం ఇవ్వాలి. మరి రేవంత్ వచ్చిన తర్వాత ఎన్ని నోటిఫికేషన్లు ఇచ్చారు..? ఒక్కంటే ఒక్కటి కూడా ఇవ్వలేదు. 30 వేల ఉద్యోగాలు ఎక్కడి నుంచి వచ్చాయంటే బుకాయిస్తున్నాడు దబాయిస్తున్నాడు. 30 వేల ఉద్యోగాలు ఇచ్చేశాను అంటున్నాడు. మరోసారి నిరుద్యోగులను పిచ్చోళ్లను చేయడానికి నోటికొచ్చినట్టు వాగుతున్నాడు. 30 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం.. నియామక పత్రాలు ఇచ్చింది మాత్రమే రేవంత్ రెడ్డి. ఈ సీఎంకు బద్ధి చెప్పాలంటే, 2 లక్షల ఉద్యోగాల హామీ నెరవేరాలంటే, ఆ ఒత్తిడి ఉండాలంటే దమ్మున్న రాకేశ్ రెడ్డిని గెలిపిస్తే శాసనమండలిలో ప్రభుత్వాన్ని నిలదీస్తాడని కేటీఆర్ తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీజుల్లేకుండా ప్రభుత్వ ఉద్యోగాల దరఖాస్తులను స్వీకరిస్తామని చెప్పారు. కేసీఆర్ హయాంలో టెట్‌కు దరఖాస్తు ఫీజు రూ. 400 పెడితే.. ఇదే రేవంత్ నానా యాగీ చేసిండు. ఇవాళ టెట్ పరీక్షకు వెయ్యి పెట్టిండు. ఇలాంటి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి. మొదటి కేబినెట్ సమావేశంలో మెగా డీఎస్సీ వేస్తామన్నారు. ఆ హామీ కూడా నెరవేరలేదు. సింగరేణిలో 24 వేల వారసత్వ ఉద్యోగాలు ఇచ్చాం. సింగరేణిని అదానీకి అమ్మేందుకు రేవంత్ సిద్ధంగా ఉన్నాడు. ఇదే విషయంపై మోదీతో రేవంత్ కూడబలుక్కున్నాడు. చివరకు సింగరేణిని కూడా ప్రయివేటుపరం చేస్తారు అని కేటీఆర్ పేర్కొన్నారు.ఈ సభలో రాజ్య సభ సభ్యులు రవిచంద్ర,అభ్యర్థి రాకేష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, డి.రాజేందర్, ఎం ఎల్ సి సత్యవతి రాథోడ్, జిల్లా పరిషత్ చైర్మన్ బిందు,లక్కినేని సురేందర్,రంగనాథ్, సిలివేరు సత్యనారయణ వార్డు సభ్యులు వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫెడెక్స్ పేరుతో వచ్చే కాల్స్‌ను నమ్మొద్దు..

(మొదటి పేజీ తరువాయి)

ఓఎల్ఎక్స్, రెంట్ పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడ్డారన్న ఆయన.. తాజాగా ఫెడెక్స్ పేరుతో మోసాలకు తెరలేపారని చెప్పారు. తాము పోలీస్‌స్టేషన్ నుంచి మాట్లాడుతున్నామని.. మీరు పంపిన పార్సిల్‌లో డ్రగ్స్ ఉన్నాయంటూ బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు గుంజుతున్నారన్నారు.ఎవరూ పార్సిల్స్ పంపనప్పుడు ఎందుకు భయందేనికని ప్రశ్నించారు. మోసాల బారినపడుతున్న వారిలో విద్యావంతులే ఎక్కువ ఉన్నారన్నారు. అవతలి వ్యక్తులు భయపడితే భయపెడతారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. అలాగే, పెట్టుబడులు పెడితే లక్షల్లో ఆదాయం వస్తుందని ఆశపడొద్దని సూచించారు. అన్ని వివరాలు తెలుసుకున్న తర్వాతే పెట్టుబడులు పెట్టడం మంచిదని చెప్పారు.

# వానలే.. వానలు నైరుతి వచ్చేసింది..



**హైదరాబాద్,మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఊహించినట్టే మూడు రోజులు ముందుగానే ఆదివారం నైరుతి రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవులను తాకాయి. అక్కడి నుంచి మాల్దీవులు, కొమరిన్ ప్రాంతంలో, దక్షిణ బంగాళాఖాతం, దక్షిణ అండమాన్ వరకూ విస్తరించాయి. నైరుతి రుతుపపవనాలు అండమాన్ నికోబార్ దీవుల్ని తాకి కదులుతున్నాయి. అనుకున్న సమయానికి మే 31 నాటికి దేశంలో కేరళ తీరాన్ని తాకి దక్షిణాదిలో విస్తరించనున్నాయి. ఫలితంగా సకాలంలో వర్షాలు పడతాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ, రాయలసీమ మీదుగా దక్షిణ కర్ణాటక వరకూ సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగిన ఆవర్తనం కూడా బలహీనపడింది. అంటే నైరుతి రుతుపవనాల కదలికకు పెద్దగా ఆటంకాలు ఉండకపోవచ్చు. వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా రానున్న మూడ్రోజులు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడనున్నాయి. ఇవాళ రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులు కూడా వీయనున్నాయి.

### తెలంగాణలో అక్కడక్కడా వర్షాలు..

హైదరాబాద్ నగరం ఇవాళ పాక్షికంగా మేఘావృతంగా ఉంటుంది. గరిష్టంగా 33 డిగ్రీలు ఉష్ణోగ్రత ఉండవచ్చు. తేలికపాటి నుంచి మోస్తరు వర్షం ఇవాళ రాత్రి పడే అవకాశముంది. ఇక రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నల్గొండ, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మెదక్, నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణ పేట, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. **ఏపీలోనూ...**మరోవైపు ఏపీలో కూడా రానున్న మూడ్రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడనున్నాయి. ద్రోణి బలహీనపడినా ఏపీ, యానాం ప్రాంతంలో ఆగ్నేయంగా గాలులు వీస్తున్నాయి. ఉత్తర కోస్తాంధ్రలో ఉరుములు, మెరుపులతో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయవచ్చు. తేలికపాటి నుంచి మోస్తరు వర్ష సూచన ఉంది. అదే విధంగా దక్షిణ కోస్తాంధ్రలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడనున్నాయి.

### ఆ రాష్ట్రాల్లో ఐదు రోజులు హీట్ వేవ్:

ఢిల్లీ, పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో రాబోయే ఐదు రోజులపాటు తీవ్రమైన వేడిగాలులు వీస్తాయని భారత వాతావరణ విభాగం అంచనా వేసింది. మంగళవారం నుంచి శుక్రవారం వరకు రాజస్థాన్ లోని పలు ప్రాంతాల్లో సోమ, మంగళ వారాల్లో ఉత్తరప్రదేశ్ లోని కొన్ని ప్రాంతాల్లో తీవ్రమైన హీట్ వేవ్ పరిస్థితులు ఉంటాయని వెల్లడించింది. అలాగే ఈ వారమంతా గుజరాత్, మధ్యప్రదేశ్, జార?ండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా, బీహార్‌లోనూ ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి.

# ముచ్చటగా మూడవసారి మోడీ ప్రధాని కావడం ఖాయం:ఈటల

**హైదరాబాద్,మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడుస్తోందని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. సూర్యాపేట జిల్లా, కోదాడ కాశీనాథం ఫంక్షన్ హాల్‌లో సోమవారం జహీరాబాద్ ఎంపి అభ్యర్థి బీబీ పాటిల్‌తో కలిసి ఎంఎల్‌సి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ, పార్టీ నాయకులు నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో అధికార పార్టీ ఎన్ని వేల కోట్లు ఖర్చు చేసినా ప్రజలు ధర్మం, న్యాయం వైపు నిలుస్తారని అన్నారు.



తెలంగాణలో బిజెపికి 12కు పైగా ఎంపి స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.గత పది ఏళ్ల మోడీ పాలనలో ఎక్కడా అవినీతి లేదని, 75 సంవత్సరాలు నాలుగు దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ హయాంలో అన్నీ స్కామ్‌లే జరిగాయని విమర్శించారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో ప్రేమేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, మాజీ ఎంఎల్‌సి జనార్దన్‌రెడ్డి, ఎంపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, నూనె సులోచన, కనగాల వెంకటరామయ్య, బొలిశెట్టి కృష్ణయ్య, అంజియాదవ బండారు కవిత, అక్కిరాజు యశ్వంత్, వంగవీటి శ్రీనివాసరావు, శ్రీలతరెడ్డిలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బోనస్.. పెద్ద బోగస్.. మండిపడ్డ హరీశ్‌రావు

**సిద్దిపేట,మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ బోనస్ పెద్ద బోగస్ అని.. సర్కారు మరో ఎన్నికల హామీని తుంగలో తొక్కిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. నిరుద్యోగులకు నెలకు రూ.4వేల భృతి ఇస్తామని హామీ ఇచ్చి, తాము ఆ మాట అనలేదని అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు వడ్లకు బోనస్ ఇచ్చే విషయంలో పచ్చి అబద్ధాలాడి రైతులను మోసం ఆరోపించారు. రైతులు పండించిన వరి పంటకు క్వింటాకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తామని కాంగ్రెస్ ఆరు గ్యారంటీల్లో భాగంగా హామీ ఇచ్చిందని.. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మారుతుందని విమర్శించారు.రాష్ట్రవ్యాప్తంగా రైతులు తాము పండించిన పంటను అమ్మకానికి సిద్ధపడి బోనస్ కోసం ఎదురు చూస్తుండగా.. వారందరి ఆశలు అడియాసలు చేస్తూ కేవలం సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని.. అది కూడా వచ్చే సీజన్ నుంచి ఇస్తామని మంత్రులు ప్రకటించడం అత్యంత బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 90శాతం దొడ్డు రకం వడ్లనే పండిస్తారని.. పది శాతం పండే సన్న వడ్లకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంటుందన్నారు. సన్న వడ్లకు మద్దతు ధరకంటే చాలా అధికంగా మార్కెట్‌లో ధర వస్తుందని తెలిపారు. కానీ, దొడ్డు రకం బియ్యానికే గిట్టుబాటు ధర రాదన్నారు. కాబట్టి బోనస్ ఇవ్వాల్సింది దొడ్డు రకం వడ్లకేనన్నారు. అలా కాకుండా కేవలం సన్న రకాలకే బోనస్ ఇస్తాం.. అదీ వచ్చే సీజన్ నుంచి ఇస్తామనడం రైతులను దగా చేయడమేనన్నారు. తాజాగా మంత్రుల ప్రకటనతో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల సంక్షేమంపై, వ్యవసాయాభివృద్ధిపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదని స్పష్టమైపోయిందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అధికారంలోకి రావాలనే దురుద్దేశంతో ఇచ్చినవే తప్ప రైతుల మేలు కోసం చేసే కార్యక్రమాలు కావని తేలిపోయిందన్నారు. ఎకరానికి రూ.15వేల రైతు భరోసా సాయం ఇస్తామని, వ్యవసాయ కూలీలకు రూ.12వేల చొప్పున ఆర్థిక సాయం చేస్తామనే హామీలను కూడా ప్రభుత్వం ఇప్పటి దాకా అమలు చేయని విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రూ.2లక్షల రుణమాఫీ గురించి కూడా



వాయిదాలు పెట్టడమే తప్ప నేటి వరకు అమలు చేసింది లేదన్నారు. కేవలం సన్న వడ్లకే బోనస్ ఇస్తామనే ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సీజన్ నుంచే అన్ని రకాల వడ్లకు రూ.500 చొప్పున బోనస్ చెల్లించాలని రైతుల పక్షాన ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు.

## 22 నుంచి జూనియర్ డాక్టర్ల సమ్మె



**హైదరాబాద్,మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 22 నుంచి జూనియర్ డాక్టర్లు సమ్మెకు సిద్ధమయ్యారు. స్టైఫండ్ సకాలంలో రావడం లేదని జూడాలు ఆందోళనలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన సోమవారం జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ డిఎంఇ డాక్టర్ వాణికి సమ్మె నోటీసు అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికీ స్టైఫండ్ సమస్య నెలకొన్నదని జూడా అధ్యక్షులు సీహెచ్ జీ సాయిశ్రీ హర్ష పేర్కొన్నారు. తమకు రెండు నెలల నుంచి స్టైఫండ్ అందడం లేదని, ప్రతి నెల ఇదే సమస్య వస్తుందని అన్నారు. ప్రతి నెల 15 వరకు స్టైఫండ్‌ను అందజేస్తామని ఆరోగ్య శాఖ మంత్రి హామీ ఇచ్చారని, కానీ ఇప్పటి వరకు ఆ దిశగా చర్యలు తీసుకోలేదని చెప్పారు.ప్రతినెలా సకాలంలో స్టైఫండ్ అందేలా గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా, ఎలా అమలు చేస్తారనే అనే అంశంపై స్పష్టత ఇవ్వలేదని అన్నారు. ఎపిలో జిఒ 36 ద్వారా కేవలం రెండు మూడు రోజుల్లోనే స్టైఫండ్‌కు నిధులు మంజూరు చేస్తున్నారని, మన రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదని తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసమే సమ్మె చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. పెరిగిన వైద్య విద్యార్థులకు అనుగుణంగా యుజి, పిజి హాస్టళ్ల సౌకర్యాలను పెంచడంతోపాటు ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని జూనియర్ డాక్టర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## సన్న వడ్లకే రూ.500 బోనస్..

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాల మెయింటెనెన్స్ చేస్తామని.. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు, విద్యావ్యవస్థలో మార్పులకు శ్రీధర్‌బాబు బాబు కమిటీ వేశామన్నారు. అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజ్‌లో నీటి నిల్వ చేయకూడదని ఎన్డీఎస్ఏ రిపోర్ట్ ఇచ్చిందన్నారు.బ్యారేజ్‌ల సేఫ్టీపై ఎక్స్‌పర్ట్ కంపెనీలతో పరిశీలన చేయించి రిపోర్ట్ తీసుకుంటామన్నారు. ఆ రిపోర్ట్ ఆధారంగానే మరమ్మతులు చేపడుతామన్నారు. తక్కువ ఖర్చుతో నీటిని లిఫ్ట్ చేసేందుకు అవకాశం ఉంటే పరిశీలించాలని కేబినెట్ నిర్ణయించిందన్నారు. జూన్ 2తో తెలంగాణ ఏర్పడి పది సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా పబ్లిక్ మీటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సభకు సోనియా గాంధీతో పాటు తెలంగాణ ఏర్పాటుకు కృషి చేసిన వారిని ఆహ్వానిస్తామన్నారు. వేడుకల నిర్వహణకు ఈసీకి లేఖ రాయాలని నిర్ణయించామన్నారు.

## అమెరికాలో తెలుగు మహిళకు అరుదైన గౌరవం

**హైదరాబాద్,మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** అగ్రరాజ్యం అమెరికాలో తెలుగు మహిళ జయ బాదిగకు అరుదైన గౌరవం దక్కింది. కాలిఫోర్నియాలోని శాక్రమెంట్ కౌంటీ సుపీరియర్ కోర్టు జడ్జిగా ఆమె నియమితులయ్యారు. దీంతో తెలుగు రాష్ట్రాల నుంచి కాలిఫోర్నియాలో జడ్జిగా బాధ్యతలు చేపట్టిన తొలి వ్యక్తిగా జయ బాదిగ నిలిచారు. 2022 నుంచి ఆమె అదే కోర్టులో కమిషనర్‌గా కొనసాగుతున్నారు. ఎపిలోని విజయవాడకు చెందిన జయ బాదిగ.. హైదరాబాద్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.అనంతరం అమెరికా వెళ్లిన ఆమె బోస్టన్ విశ్వవిద్యాలయంలో ఎంఏ చేసి, ఆ తర్వాత శాంటా క్లారా విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో పట్టా అందుకున్నారు. 2009లో కాలిఫోర్నియా స్టేట్ బార్ ఎగ్జామ్ క్లియర్ చేశారు. 10 ఏళ్లకు పైగా న్యాయవాద వృత్తిలో ప్రైవేట్ ప్రాక్టీస్‌లో కొనసాగుతున్నారు. ఈ క్రమంలో ఆమె లాభాపేక్ష లేకుండా పలు కేసుల్లో ప్రభుత్వం తరఫున వాదించారు. అలాగే మెక్జార్జ్ స్కూల్ ఆఫ్ లాలో అధ్యాపకురాలిగాను పని చేశారు.

# ఉద్యమకారున్ని గెలిపించండి

**- ప్రధాన పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదు**

**పరకాల, మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొని, సామాజికన్యాయం కోసం పోరాటం చేస్తూ నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను తాడిశెట్టి క్రాంతి కుమార్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా సోమవారం పరకాల మండల కేంద్రంలో కరపత్రాలు పంచి ప్రజా సంఘాల నాయకులతో కలిసి అమరధామం వద్ద ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు ఎంతో చైతన్యంతో ప్రభుత్వాలను మార్చిన పాలనలో, దోపిడీలో మార్పు రావడం లేదని, ప్రధాన పార్టీలో పోటీలో పెట్టిన అభ్యర్థులను ఓడించి ప్రజల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే పెద్దల సభలో సామాజిక దృక్పథం కలిగిన వారిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల మౌలిక అవసరాలైన విద్య, వైద్యం, ఉపాధి, రైతుల సంక్షేమం గురించి శాసనమండలిలో మాట్లాడే అవగాహన, చిత్తశుద్ధి ఉన్న నన్ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ గడిచిన పదేండ్లు రాష్ట్రాన్ని నాశనం చేసి పార్టీ ఫిరాయింపులకు ప్రధాన కేంద్రంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీని ఓడించాలని, దేశంలో మతాల మారణహోమం సృష్టిస్తూ మావోయిస్టుల పేరుతో ఆదివాసులను చంపుతూ, ప్రశ్నించే గొంతుకలను అర్బన్ నక్సల్ పేరుతో అక్రమంగా జైళ్ళలో పెడుతున్న బిజెపి పార్టీని చిత్తుగా ఓడించాలని అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్లో బి.సి లకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఆ ఊసే తీయడం లేదని, బి.సి లకు మోసం చేయచూస్తున్న కాంగ్రెస్ ను కూడా పట్టభద్రులు ఓడించాలని, సామాజికన్యాయం, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో విప్లవాత్మకమైన మార్పు తీసుకొచ్చే విజన్ కలిగిన విద్యావంతుడు తారిశెట్టి క్రాంతికి ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రత్యక్ష రాజకీయాలు అవినీతిమయమై, ప్రజల సమస్యలను కనీసంగా కూడా పట్టించుకోని నేటి స్థితిలో పెద్దల సభలో మేధావులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ప్రవేశించి ప్రజల సమగ్ర అభివృద్ధికి సూచనలు ఇచ్చి, చట్టాలు చేపించి ప్రజల అభివృద్ధికి కృషి చేయడం కోసం ఈ శాసన మండలి ప్రముఖ పాత్ర వహించే సభలో కూడా అలవికాని వాళ్ళు పోటీలో ఉండడాన్ని ప్రజలు వ్యతిరేకించి ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బి.సి సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు వరికెల కిషన్ రావు, కోగిల కిరణ్ తేజ్ మహరాజ్, నలుబోల సంజయ్ కుమార్, బుక్యా రాకేష్ సామాజిక ఉద్యమకారుడు పెండ్యాల సుమన్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ ప్రతినిధి, మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట నియోజకవర్గంలోని హాసన్పర్తి మండల పరిధిలోని సీతంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త జంపాల మురళి ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకుని, ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట హాసన్ పర్తి మండల సీతంపేట గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం..!

**హనుమకొండ ప్రతినిధి, మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈనెల 27న జరిగే వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎన్నికలలో తీన్మార్ మల్లన్న గెలవడం ఖాయమని డాక్టర్ పేరుమాండ్ల రామకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ సమీపంలోని గ్రంథాలయంలో ఉన్న పట్టభద్రులను కలిసిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ వారితో మాట్లాడుతూ.. తీన్మార్ మల్లన్న ప్రశ్నించే గొంతుక ప్రజా సమస్యల గురించి తెలిసిన వ్యక్తిగా ప్రజల కొరకు నిరంతరం ప్రశ్నించే గొంతుకగ ఎమ్మెల్సీగా గెలిపించే బాధ్య తను మనందరి పైన ఉంది నిరంతరము గత ప్రభుత్వం మీద ప్రశ్నిస్తూ ఎన్నో కేసులు పెట్టుకుని తెలంగాణకు ఏం కావాలో



ఎలాంటి అన్యాయం చేస్తున్నారు వారిని దూషిస్తూ నిరంతరం ప్రజల మధ్యలోనే ఉన్న ప్రజా గొంతుతోనే గెలిపించాలని,గెలిపించే దిశగా ప్రతి ఒక్కరు అడుగు వేయాలి పట్టభద్రులందరికీ న్యాయం జరగాలన్న తీన్మార్ మల్లన్న రావాలి. తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మన సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లి పని చేయించే దిశగా తీన్మార్ మల్లన్న కృషి చేస్తారని ప్రతి ఒక్కరు ఓటు తీన్మార్ మల్లన్నకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కోరారు.

# వడ్డీల రూపంలో రూ.200 కోట్ల మోసం చేసిన శ్రీ ప్రియాంక ఎంటర్ ప్రైజెస్

PRIYANKA
• ENTERPRISES •

**హైదరాబాద్,మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** వడ్డీల రూపంలో రెండు వందల కోట్ల రూపాయలు దండుకొని శ్రీ ప్రియాంక ఎంటర్ ప్రైజెస్ బిచానా ఎత్తేసిన సంఘటన హైదరాబాద్ లో జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం అపెక్స్ బ్యాంక్ లో నిమ్మగడ్డ వాణి బాల అనే మహిళ జనరల్ మేనేజర్ గా పని చేస్తున్నారు. అపెక్స్ బ్యాంకుకు సమీపంలో తన భర్తతో శ్రీ ప్రియాంక ఎంటర్ ప్రైజెస్ అనే ఆఫీస్ ఓపెన్ చేయించింది. తన బ్యాంక్ కు వచ్చి డిపాజిట్ చేయాలనుకున్న వినియోగదారులకు అధిక వడ్డీ ఇస్తామని ఆశ చూపించి తన భర్త ఓపెన్ చేసిన శ్రీ ప్రియాంక్ ఎంటర్ ప్రైజెస్ లో డిపాజిట్ చేయించుకున్నారు.శ్రీ ప్రియాంక ఎంటర్ ప్రైజెస్ మూసివేయడంతో తమకు న్యాయం చేయాలని వినియోగదారులు బషీర్ బాగ్ లోని హైదరాబాద్ సిసిఎస్ పోలీసు స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. డిపాజిట్ ల రూపంలో తీసుకొని అధిక వడ్డీలు ఇస్తామని నమ్మబలికి 517 మంది వద్ద ఎంటర్ ప్రైజెస్ యాజమాన్యం డబ్బులు వసూలు చేసింది. అబిడ్స్ లోని తెలంగాణ స్టేట్ కోఆపారేటివ్ బ్యాంక్ లో జనరల్ మేనేజర్ గా పనిచేస్తున్న నిమ్మగడ్డ వాణి బాల, తన భర్త మేక నేతాజీ, కొడుకు మేక శ్రీహర్షలు ఈ కుంభకోణంలో నిందితులుగా పోలీసులు చేర్చారు.

# వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉపఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలి

**- హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**హనుమకొండ ప్రతినిధి, మే 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 27వ తేదీన జరగనున్న వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉపఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం హనుమకొండ కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణపై జిల్లా అధికారులతో




సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉపఎన్నికకు సంబంధించి జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, వైద్యం తదితర సదుపాయాలను సిద్ధం చేయాలన్నారు. అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, డిఆర్వో వై.వి.గణేష్, పరకాల, హనుమకొండ ఆర్డీవోలు డాక్టర్ కె. నారాయణ, వెంకటేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మరోసారి పెరిగిన బంగారం ధరలు..

**హైదరాబాద్,మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** బంగారం ధరలు మరోసారి పెరిగాయి. తులం బంగారం ధర ఇప్పటికే రూ.75వేలకు చేరుకుంది. మరోవైపు వెండి కూడా లక్ష రూపాయల వైపు దూసుకుపోతోంది. దీంతో ఇలా పెరుగుకుంటూ పోతే సామాన్య జనాలు బంగారం కొనేదెట్లా అంటూ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తాజాగా సోమవారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.500 పెరగగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై 540 రూపాయలు పెరిగింది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో పసిడి ధరలు ఎలా ఉన్నాయంటే..హైదరాబాద్‌లో గ్రాము 22 క్యారెట్ల 10 గ్రాముల(తులం) బంగారం ధర రూ.68,900కు చేరుకుంది. ఇక, 24 క్యారెట్ల 10 గ్రాముల(తులం) బంగారం ధర రూ.75, 160గా ఉంది. కిలో వెండి ధర రూ.96,000గా కొనసాగుతోంది. హైదరాబాద్ లో ఉన్న ధరలే విజయవాడలో ఉన్నాయి.



# వ్యవసాయ మార్కెట్‌లోని స్ట్రాంగ్ రూములను తనిఖీ చేసిన కలెక్టర్

**హనుమకొండ ప్రతినిధి, మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఈవీఎంలను వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని స్ట్రాంగ్ రూములలో భద్రపరచగా, హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ సోమవారం తనిఖీ చేశారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న హనుమకొండ జిల్లాలోని పరకాల, వరంగల్ పశ్చిమ శాసనసభ నియోజకవర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఈవీఎంలను స్ట్రాంగ్ రూములలో భద్రపరిచారు. కాగా సాధారణ తనిఖీలలో భాగంగా కలెక్టర్ పరిశీలించి స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతా ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ, తదితర ఏర్పాట్లను గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా హనుమకొండ తహసిల్దార్ విజయ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.







# సకాలంలో వైద్యం అందకనే అశోక్ మృతి

**- హాస్పిటల్ ముందు కుటుంబ సభ్యుల అందోళన**

**గార్ల, మే 20(పిసిడబ్ల్యూ న్యూస్):** గార్ల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై కోన ఊపిరి తో ఉన్న అశోక్ ను స్దానిక సిహెచ్ సి హాస్పిటల్ లకు వైద్యం నిమిత్తం తరలించగా హాస్పిటల్ లో వైద్యులు లేకపోవడంతో సకాలంలో వైద్యం అందకుండా అశోక్ మృతి చెందారని కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు అశోక్ మృతదేహం తో అందోళన నిర్వహించారు ఈ అందోళన కు సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ మద్దతు ప్రకటించి మాట్లాడుతూ 24 గంటల పాటు పూర్తి స్దాయి లో వైద్యులు ఉండేలా చర్యలు తీసుకోవాలని గతంలో అనేక సార్లు మంత్రులు, ఎమ్మెల్యే లు, జిల్లా కలెక్టరు కు,సంబంధిత అధికారులకు చెప్పడం, వినతి పత్రాలు ఇవ్వడం, అందోళన లు చేపట్టిన పట్టించుకోలేదని సంబంధిత అధికారుల నిర్లక్ష్యం మూలంగానే ఒక కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి అనాథగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి ఘటన లు పునవృత్తం కాకుండా జిల్లా ఆస్పత్రి సూపర్ డెంట్ చర్యలు తీసుకుంటామని ఫోన్ ద్వారా హామీ ఇవ్వడం తో గార్ల-బయ్యారం సిఐ రవికుమార్ చొరవతో అందోళన విరమించారు.



## క్రీడల వల్ల శారీరకంగా, మానసికంగా, దృఢంగా తయారవుతారు



**భూపాలపల్లి, మే 20 (పిసిడబ్ల్యు న్యూస్):**క్రీడల వల్ల శారీరకంగా మానసికంగా దృఢంగా తయారవుతారని జిల్లా యువజన మరియు క్రీడల శాఖఅధికారి రఘు అన్నారు.సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిర్వహిస్తున్నటువంటి తైక్వాండో సమ్మర్ కోచింగ్ క్యాంపును జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి రఘు పరిశీలించి క్రీడా కారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరకంగా మానసికంగా దృఢంగా తయారవుతారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పలు రకాల క్రీడాకారులకు సమ్మర్ కోచింగ్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందని విద్యార్థులు యువత సమ్మర్ కోచింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని సమ్మర్ కోచింగ్ క్యాంపులలో శిక్షణ పొంది రాష్ట్ర ,జాతీయ స్థాయిలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో కేలో ఇండియా కబడ్డీ కోచ్ శ్రీనివాస్,తైక్వాండో డిస్టిక్ కోచ్ కె దిలీప్ కుమార్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## కురవిలో పట్టభద్రుల ఎన్నికల ప్రచారం



**కురవి, మే20(పిసిడబ్ల్యు న్యూస్):** మండల కేంద్రంలో టౌన్ అధ్యక్షులు రాజేంద్రర్ కుమార్ అధ్యక్షతనతో మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం ముఖ్య అతిధిగా పాల్గొన్ని పట్టభద్రుల ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో అంబటి వీరభద్రం మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ,వామపక్షాలు బలపర్చిన అభ్యర్థి,గత ప్రభుత్వంతో తెలంగాణా ప్రజల కొరకు పోరాడిన తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్,మండల ఉపాధ్యక్షుడు బలగాని శ్రీను,ప్రధాన కార్యదర్శి అవిరే మోహన్ రావు ఆలయ ధర్మకర్త చిన్నం గణేష్,సీనియర్ నాయకులు బెడిద విశ్వనాథం,ఎర్ర నాగేశ్వరరావు,బాదే వీరభద్రం, బెడిద కృష్ణమూర్తి,కంచం నాగరాజు,దెయ్యాల శ్రీధర్, చెరుకుపల్లి మోహన్ కాట్యాల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ టవర్ నిర్మించి సిగ్నల్ పాయింట్ మరిచారు

**చిట్యాల, మే 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం రెండు మూడు సంవత్సరముల నుండి అందుకు తండా పెంచరాన్ని చైన్ పాక గ్రామాలకు సిగ్నల్ లేక చాలా అవస్థలు పడ్డారు మాజీ ఎంపీ పసునూరి దయాకర్‌ని కలిసి టవర్ నిర్మాణం కొరకు దరఖాస్తు చేయడం జరిగింది ఎంపీ స్పందించి బిఎస్ఎన్ఎల్ టవర్ మంజూరు చేయడం జరిగింది ఇకనైనా మా బాధలు తీరుతాయని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సంతోషపడినారు కానీ టవర్ నిర్మాణం జరిగి సోలార్ సెట్టింగ్ కూడా చేయడం జరిగింది. ఇది జరిగి ఆరు నెలలు జరిగిన ఇప్పటివరకు సిగ్నల్ పాయింట్ పెట్టడం లేదు. టవర్ నిర్మాణం జరిగిన తర్వాత చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చాలా సంతోష పడినారు కానీ వాళ్ళ ఆశలు అడియాశలు అయ్యాయి ఇప్పటి కైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే సిగ్నల్ పాయింట్స్ ఇప్పించి మా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు సౌకర్యం కల్పించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో అందుకు తండా మాజి సర్పంచ్ సిద్ధంకి భాస్కర్ ఎంపిటిసి భుక్య సుజాత రాజు నాయక్ వెంచరామీ మాజి సర్పంచ్ ఖర్చు మల్లేష్, స్వామి బుక్య మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**- వేడుకలకు హాజరైన టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి**

**ఖమ్మం, మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం జరిగిన ఈ వేడుకకు ముఖ్య అతిధులుగా టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి లు హాజరయ్యారు. రమేష్ బాబు కేక్ కట్ చేసి జర్నలిస్ట్ మిత్రులకు స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సౌకర్యార్థం ఖమ్మం ప్రెస్ క్లబ్ ను సొంత ఖర్చులతో ఉచిత ఇంటర్నెట్ కనెక్షన్ తో పాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు చక్కటి పూల మొక్కలు, కనీస వసతులు ఏర్పాటుచేసి గుర్తుండి పోయేవిధంగా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి చేసిన అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబును, ప్రెస్ క్లబ్ కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ సీనియర్ నాయకులు అమరవరపు కోటేశ్వరరావు, జిల్లా నాయకులు టీఎస్ చక్రవర్తి, మందుల ఉపేందర్, యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కామర్తి నరేందర్, మూల జీవన్ రెడ్డి, తోట గణేష్, మందుల వెంకటేశ్వర్లు, పప్పుల వేణుగోపాల్, ఆంతోటి శ్రీనివాస్, రోసిరెడ్డి, యాదగిరి, నల్లమోతు శ్రీనివాస్, మురళి,ఉత్కంఠం శ్రీనివాస్, మహేష్, పాశం వెంకటేశ్వర్లు, వీడియో జర్నలిస్ట్ రవి, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, రామారావు,




యోనా, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు పేదరికం అడ్డంకి కాదు

**- జిల్లా విద్యాధికారి పి రామారావు**



**మహబూబాబాద్, మే20(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం యందు ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల పంపిణీ కార్యక్రమం అసోసియేషన్ అధ్యక్షులు పాలబిందెల మల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి పబ్బరాజు రామారావు గారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో స్కూల్ టాపర్ గా నిలిచిన వారికి ప్రతిభా పురస్కారాలు వాకర్స్ అసోసియేషన్ వారు అందజేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు కనీస వసతులు, కనీస అవసరాలు లేనటువంటి పేద కుటుంబాలకు చెందినవారని, అయినా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత శ్రేణి ఫలితాలు సాధించడం ప్రతిభకు పేదరికం అడ్డు కాదని నిరూపించడం జరిగిందన్నారు. మహబూబాబాద్ జిల్లా గత సంవత్సరం రాష్ట్రంలో 22వ స్థానంలో ఉండగా , ఈ సంవత్సరం 12వ స్థానంలో నిలిచి అత్యుత్తమ ఫలితాలను సాధించడం గర్వకారణం అని, ఈ ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థుల జీవితాల్లో అత్యుత్తమ ప్రభావాన్ని చూపుతాయని, అది వారి కుటుంబాలకు, ఆయా పాఠశాలల కీర్తి ప్రతిష్టలకు తార్కాణం అన్నారు.మహబూబాద్ మండలంలోని 12 ప్రభుత్వ పాఠశాలలో 15 మంది విద్యార్థులకు పురస్కారాలు అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు భువనగిరి రవీంద్ర గుప్త, ప్రధాన కార్యదర్శి ఆకుల శంబయ్య , కోశాధికారి తండ సదానందం, వాకర్స్ బాధ్యులు నల్లుసుధాకర్ రెడ్డి, కళ్లెం వెంకట్ రెడ్డి,సోమ గోవర్ధన్,ఈమ్మడి కృష్ణమూర్తి, పమ్మి రాజు, దాసరి ప్రసాద్, కాపరబోయిన శ్రీనివాస్,నక్క నాగార్జున, సుంకర పరంధామయ్య, బొడ్డుపల్లి ఉపేంద్ర కోట కనకయ్య,ఎర్రబెల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతు ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న: బండి సుదర్శన్ గౌడ్

**భూపాలపల్లి, మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):**మొగుళ్లపల్లి మండల కేంద్రంలో సోమవారం, చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయకుండా నిరుద్యోగులను నిండా ముంచింది కేసీఆర్ ప్రభుత్వమేనని ,16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే, పదేళ్లలో రూ.6 లక్షల కోట్ల అప్పులు మిగిల్చారని విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక స్థితిని గాడిలో పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి (తీన్మార్ మల్లన్న) చింతపండు నవీన్,నిరుద్యోగుల పక్షాన పోరాడినందుకు జైలుకు పంపారు. కానీ, కవిత లిక్కర్ స్కామ్‌లో జైలుకు వెళ్లి తెలంగాణ ఆడబిడ్డలకు తలవంపులు తెచ్చిందన్నారు. 2021లో పట్టభద్రులు నమ్మకంతో పల్లాకు ఎమ్మెల్సీ పదవి ఇస్తే నట్టేట ముంచి పోయినందునే ఈ ఎమ్మెల్సీ ఉపఎన్నిక వచ్చిందని గుర్తుచేశారు. తిరిగి ఏ ముఖం పెట్టుకొని బీఆర్ఎస్ నేతలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడుగుతారని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ, రాముని గుడి చూపి అక్షంతలు పంచి ఓట్లు అడుగుతున్నారు తప్ప,ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని నల్లధనాన్ని బయటకి తీస్తానని ఒక్క రూపాయి మాత్రం పేద ప్రజ ల అకౌంట్లో వేస్తానని డబ్బాలు కొట్టుకుడు తప్పదని ప్రజలకు ఒరగబెట్టిందేమీ ఏమీ లేదు, కేసీఆర్ పదేళ్ల పాలనలో ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోలేదన్నారు. ఉద్యోగులకు బీఆ ర్ఎస్ పాలనలో జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి ఉండేదని, కాంగ్రెస్



అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1వ తేదీనే జీతాలు ఇస్తున్నారని పేర్కొన్నారు. పట్టభద్రులు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టబద్రులకు విజ్ఞప్తి చేశారు . రాష్ట్ర ప్రజల తరుఫున ప్రశ్నించే వ్యక్తి తీన్మార్ అని వారిని ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని. తీన్మార్ మల్లన్న గెలుపు కొరకు ప్రతీ ఒక్కరూ కార్యకర్త సైనికులా పని చేయాలని బండి సుదర్శన్ గౌడ్ అన్నారు.

# కమీషన్‌కు కక్కుర్తిపడి బ్యాంకు ఖాతాలు.. దుబాయ్‌లో ఉండే ఇండియన్స్‌కు సైబర్‌నేరగాళ్ల ఎర

**- పది వేల కోసం నిందితులుగా మారుతున్న ఖాతాదారులు**

దుబాయ్‌లో వివిధ పనులు చేసే భారతీయులకు డబ్బు ఆశ చూపి.. వాళ్ల బంధువులు, తెలిసిన వారి పేర్లతో సైబర్‌నేరగాళ్లు బ్యాంకు ఖాతాలు తెరిపిస్తున్నారు. ఆ బ్యాంకు ఖాతాలనే సైబర్‌నేరాలకు ఉపయోగిస్తున్నారు. కమీషన్లకు ఆశపడిన కొందరు బ్యాంకు ఖాతాలు అప్పగించి.. పోలీసు కేసుల్లో చిక్కుకొని నేరస్తులుగా మారుతున్నారు.దుబాయ్ అడ్డాగా నేడు చైనా సైబర్‌నేరగాళ్లు మోసాలు చేయడంలో ఆరితేరిపోయారు. ఎక్కడికక్కడ కమీషన్ ఏజెంట్లను నియమించుకుంటూ.. సైబర్‌దోపిడీని యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. తాజాగా, హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు.. నేరగాళ్లకు ఖాతాలిచ్చిన ఐదుగురు బ్యాంకు ఖాతాదారులను అరెస్టు చేశారు. వీరంతా దుబాయ్‌లో సైబర్‌నేరగాళ్ల ట్రాప్‌లో పడటం గమనార్హం.

### ఒక్కో ఖాతాకు రూ.10 వేలు..

ఉత్తర, ఈశాన్య భారతదేశంలో రూ.10 వేలకు బ్యాంకు ఖాతాలు కొంటున్న సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడ్డారు. నెమ్మదిగా దక్షిణ భారతదేశంలోనూ సైబర్‌నేరగాళ్ల తమ నేరాలకు కావాల్సిన బ్యాంకు ఖాతాలను సమకూర్చుకుంటున్నారు. ఏకంగా వాట్సాప్, టెలీగ్రామ్‌లో ప్రకటనలిస్తూ.. తమకు బ్యాంకు ఖాతాలు కావాలని, కమీషన్ ఇస్తామంటూ నమ్మిస్తున్నారు. సైబర్ నేరగాళ్లు ప్రస్తుతం విదేశాల్లో పనిచేసే భారతీయులను లక్ష్యంగా చేసుకుంటున్నారు. సైబర్‌నేరగాళ్లు నేరుగా ఎక్కడ కూడా తమ వివరాలను వెల్లడించడంలేదు. మధ్యవర్తుల ద్వారానే అన్ని పనులు కొనసాగిస్తున్నారు. మధ్యవర్తుల ద్వారా దుబాయ్‌లో పనిచేసే వారితో సంప్రదింపులు జరుపుతున్నారు.ఒక్కో బ్యాంకు ఖాతాకు అక్కడి మధ్యవర్తులు ఒక రేటు మాట్లాడుకుంటున్నారు. ఆ తర్వాత మధ్యవర్తులు అక్కడ పనిచేసే భారతీయులను సంప్రదిస్తారు. మీరు, మీ కుటుంబ సభ్యులు, తెలిసిన వారి ద్వారా బ్యాంకు ఖాతా తెరిచి తమకు ఇస్తే ఒక్కో ఖాతాకు రూ.15 వేల నుంచి రూ. 20 వేల వరకు కమీషన్ ఇస్తామంటూ ఒప్పందం చేసుకుంటున్నారు. డబీర్‌పురకు చెందిన ఆరీఫ్ సైఫీ 2009లో సౌదీకి వెళ్లాడు. సివిల్ పనులు చేస్తున్నాడు. అతడికి బ్యాంకు ఖాతాలు తెరిపించే యూపీ, పంజాబ్‌కు చెందిన జైహిద్, సందీప్‌సింగ్ పరిచయమయ్యారు. తమకు ఇండియాలో బ్యాంకు ఖాతాలు కావాలని, క్రిప్టో కరెన్సీ బిజినెస్‌కు అవసరమని నమ్మించారు.ఒక్కో ఖాతాకు రూ.15 వేలు ఇస్తామని ఒప్పందం చేసుకున్నారు. దీంతో సైఫీ షార్జాలో ఉంటున్న చాదర్‌ఘాట్‌కు చెందిన ఫాతిమా బేగంతో మాట్లాడి.. ఈ విషయంపై చర్చించారు. ఆ తరువాత ఇద్దరు తమ వారికి రూ.10 వేలు ఇప్పించి పలువురి వద్ద నుంచి ఇండియాలో బ్యాంకు ఖాతాలు తెరిపించారు. ఆ వివరాలన్ని సైబర్‌నేరగాళ్లకు ఇచ్చారు. బ్యాంకు ఖాతాలు తెరిపించేందుకు సైబర్‌నేరగాళ్లు రెండు మూడు బృందాలుగా విడిపోయి, ఎవరి స్థాయిలో వారు కమీషన్లు మాట్లాడుకుంటూ బ్యాంకు ఖాతాలు తెరిపిస్తున్నారు. ఎవరైనా బ్యాంకు ఖాతాలు తెరువాలని కోరితే.. అసలు నమ్మవద్దని పోలీసులు సూచిస్తున్నారు. బ్యాంకు ఖాతా వివరాలను కూడా ఇతరులకు ఇవ్వవద్దని, అలా చేయడం కూడా నేరమని పోలీసులు హెచ్చరిస్తున్నారు.



# భద్రకాళి అమ్మవారి చక్ర తీర్థోత్సవం

**వరంగల్ ప్రతినిధి, మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీ భద్రకాళి దేవస్థానంలో గత 11 రోజులుగా ఎంతో వైభవంగా నిర్వహింపబడుతున్న శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈరోజు చక్ర తీర్థోత్సవం, చక్రస్నానం, ధ్వజ అవరోహణం ఘటాభిషేకం, పుష్పయాగంతో సుసంపన్నమయ్యాయి. అమ్మవారికి ఉదయం నాలుగు గంటలకు నిత్యానికం పూర్తి చేసిన తర్వాత స్నపన విధి విశేష పూజారికాములు నిర్వహించి అమ్మవారికి చూర్ణోత్సవం జరిపారు. ఈరోజు సువాసినిమనులు ముత్తైదువలు అందరూ కలిసి జరిపిన చిరునోత్సవం కన్నుల పండుగగా జరిగింది. అమ్మవారి అభిషేకానికి పసుపుకొమ్ములు, సుగంధ ద్రవ్యాలు అన్నీ ఒకేచోట చేర్చి తిరగలిలో వేసి ముత్తయిదువలు విసిరి అమ్మవారికి ఒక పాత్రలో సమర్పించారు. ఈ చూర్ణాన్ని చక్రతీర్థోత్సవం మరియు అమ్మవారికి నలుగు పిండిగా ఉపయోగించి స్నపనం జరుపుతారు. చక్రతీర్థోత్సవం చక్రస్నానం ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు నేతృత్వంలో ఆలయ పార్శ్వరంలోని భద్రకాళి తటాకంలో నిర్వహించిన చక్రస్నానం దర్శించడానికి రెండు కళ్ళు సరిపోనంత వైభవంగా నిర్వహించబడింది. దర్శించిన భక్తులు ఒక దివ్యానుభూతిలోనై ఆనంద పరవశులయ్యారు. అనంతరం భేరీతాడనం జరిపి ధ్వజావరోహణం చేశారు. బ్రహ్మోత్సవ నిర్వహణలో అధికారుల,



అర్చకుల, భక్తుల లేదా తదితలే తదితరులు ఎవ్వరి వల్లనైనా జ్ఞాతజ్ఞాతంగా జరిగిన పొరపాట్లు లేదా న్యూనతరిక్త దోషాల వల్ల సంక్రమించే పాపం తొలగిపోయి బ్రహ్మోత్సవ సంపూర్ణ సాంగత్వం కలిగి భక్తులందరికీ శుభాలు ప్రాప్తింప చేయడానికి శాస్త్రంలో చెప్పబడిన ప్రకారం అమ్మవారికి శత ఘటాభిషేకం జరిపి రాత్రి పుష్పయాగం నిర్వహించారు. పుష్పయాగంలో అనేకమంది భక్తులు పాల్గొన్నారు. శాస్త్రంలో చెప్పబడిన మేరకు పుష్పయాగంలో అమ్మవారికి అర్చకులు పదిసార్లు జరిపిన దశార్చన ఆరాధన భక్తులకు అనిర్వచనీయమైన అనుభూతిని ప్రసాదించింది. ఈ రోజు కార్యక్రమాలకు ఉభయ దాతలుగా వరంగల్ హనుమకొండ మరియు గ్రేటర్ వరంగల్ పద్మశాలి సంఘం వారి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ గుండు ప్రభాకర్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, మాజీ జడ్పీ చైర్మన్ శ్రీ సాంబార్ సాంబారావు, జిల్లా అధ్యక్షులు శ్రీ ఆడేపు రవీందర్, ప్రధాన కార్యదర్శి శ్రీ గోరంట రాజు, శ్రీ వద్నాల రవీందర్, ప్రెస్ క్లబ్ చైర్మన్ శ్రీ వేముల నాగరాజు, శ్రీ శామంతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు మాట్లాడుతూ భగవదారాధన భగవత్ సేవ సకలజనులు జరపాలని, ఈ ఆరాధనలు ప్రతిరోజు ఒక కులం వారు అమ్మవారి సేవా బాధ్యతలను స్వీకరించి అన్ని కులాల వారిని ఆహ్వానించి ఆదర్శప్రాయంగా అందరూ కలిసికట్టుగా భగవత్ సేవ జరిపి దేవాలయంలో భోజనం చేసి వెళ్లే విధానం సనాతన ధర్మంలో నిభిన్నత్వంలో ఏకత్వం సౌభ్రాతృత్వాన్ని ప్రపంచానికి చాటిచెబుతోందని అన్నారు. ఆలయ ఈవో శ్రీమతి శేషు భారతి మాట్లాడుతూ ఈ భద్రకాళి భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన అధికార అనధికార ప్రముఖులు, దాతలు,భక్తులు, కుల సంఘాలు ముఖ్యంగా ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా వారికి ధన్యవాదాలు తెలిపారు.

# ఉమ్మడి వరంగల్లో కాక పుట్టిస్తున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం..

- త్రిముక పోరులో గెలుపు ఎవరిది?
- అభ్యర్థుల గెలుపు కోసం రంగంలోకి కీలక నేతలు
- కాంగ్రెస్ అభ్యర్థి తరపున మంత్రులు, ఎమ్మెల్యేలు
- బీఆర్ఎస్ అభ్యర్థి కోసం కేటీఆర్ మాజీ ఎమ్మెల్యే ప్రచారం
- బీజేపీ గెలుపు కోసం రంగంలోకి దిగిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- పోటాపోటీ ప్రచారంతో వేడెక్కిన సమరం

**నడికూడ, మే 20(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారం ఊపందుకుంది. ప్రచారానికి ఇంకా ఆరురోజులే గడువు ఉండడంతో అభ్యర్థుల తరపున కీలకనేతలు రంగంలోకి దిగారు. మొత్తం 52మంది అభ్యర్థులు బరిలో ఉండగా, కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి,బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేషరెడ్డి పోటీ చేస్తున్నారు. అభ్యర్థులతో పాటు వారి తరపున కీలకనేతలు ఈ ఆరు రోజులపాటు ఉమ్మడి జిల్లాలో ప్రచారం ఉధృతం చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే అసెంబ్లీ నియోజకవర్గస్థాయిల్లో పట్టభద్రుల సమావేశాలు నిర్వహించారు. సోషల్ మీడియాతో పాటు, వాట్స్‌ప్‌గ్రూపుల ద్వారా ప్రచారాన్ని ఉధృతం చేశారు. మరోవైపున తెరవెనక తమ బలం, బలగాన్ని ఉపయోగించి పట్టభద్రుల ఓట్లు సాధించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఉద్యోగ నోటిఫికేషన్లు, బదిలీలు, పదోన్నతుల వంటి అంశాలతో పాటు, ప్రధానంగా బలమైన గొంతుకగా శాసనమండలిలో వాణి వినిపిస్తామనే ప్రచారాన్ని అభ్యర్థులు కొనసాగిస్తున్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం నుంచి 2021 ఎన్నికలో స్వ తంత్ర అభ్యర్థిగా పోటీచేసి గట్టిపోటీ ఇచ్చిన తీన్మార్ మల్లన్న ఈ దఫా కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. దీంతో ఆయన్ను గెలిపించేందుకు కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యేలు, కీలకనేతలు ప్రచారం సాగిస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గస్థాయి పట్టభద్రుల సదస్సులను నిర్వహించారు. ప్రశ్నించే గొంతుక గా రాజకీయాల్లోకి వచ్చిన తీన్మార్ మల్లన్నను తమకు తోడుగా శాసనమండలికి పంపాలని వారు కోరుతున్నారు. మేధావివర్గం, విద్యావంతులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు మల్లన్నను గెలిపించాలని కోరుతున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలను పరిశీలించిన మంత్రులు, ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలోకి వెళ్లి ప్రతి ఒక్కరినీ కలిసి ఓటు రాబట్టేలా కార్యాచరణ అమలు చేస్తున్నా రు. ఈ స్థానంలో పార్టీ అభ్యర్థి మల్లన్నను గెలిపించడం ద్వారా అధిష్ఠానం వద్ద తమ ప్రాబల్యం చాటేందుకు సిద్ధమయ్యారు. మంత్రులు, ఎమ్మెల్యేలు స్వయంగా రంగంలోకి దిగి, కిందిస్థాయిలో క్యాడర్‌ను అప్రమత్తం చేస్తూ పార్టీ అభ్యర్థి మల్లన్నను మొదటి ప్రాధాన్యం ఓటుతోనే గెలిపించేందుకు కార్యాచరణ అమలు చేస్తున్నారు. దీంతో తమ గెలుపు సులభమని పార్టీ ముఖ్యనేతలు చెబుతున్నారు.

## సీటును నిలబెట్టుకోవాలనే తపనలో బీఆర్ఎస్

పట్టభద్రుల నియోజకవర్గం ఏర్పాటైనప్పటినుంచి వరుసగా గెలుస్తూ వచ్చిన బీఆర్ఎస్ ఈ ఎన్నికలోనూ సీటును నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది. పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపు కోసం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రంగంలోకి దిగారు. ఈ స్థానం పరిధిలోని మూడు ఉమ్మడి జిల్లాలకు చెందిన పార్టీ నేతలందరికీ ఇప్పటికే రాకేశ్ విజయం కోసం పనిచేయాలని సూచించిన కేటీఆర్, సమయం దగ్గరకు వస్తుండడంతో ప్రచారం పర్వంలోకి స్వయంగా దిగారు. ఆదివారం భువనగిరిలో జరిగిన సభలో పాల్గొన్న ఆయన ఈ ఆరురోజుల పాటు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఎమ్మెల్యేలు గుంటకండ్ల జగదీషరెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఇప్పటికే ప్రచారం ప్రారంభించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఈ స్థానం నుంచి రెండు పర్యాయాలు పోటీచేయడంతో ఆయనకున్న విస్తృత సంబంధాలు, అనుభవం ఇక్కడ అభ్యర్థికి దోహదపడుతాయని భావిస్తున్నారు. ఈ సీటును దక్కించుకోవడం ద్వారా ప్రశ్నించే ప్రతిపక్షంగా తాము పనిచేస్తామని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు.

## ప్రచారంలోకి బీజేపీ అగ్రనేతలు

పట్టభద్రుల ఎమ్మెల్సీ సీటును గెలవాలనే లక్ష్యంతో బీజేపీ అగ్రనేతలు ప్రచార పర్వంలోకి దిగారు. కేంద్రమంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి నేతృత్వంలో అభ్య ర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి గెలుపునకు ప్రత్యేక వ్యూహం అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో బీజేపీ బలపడిందని, పార్లమెంటు ఎన్నికల్లో తమదే పైచేయిగా చెబుతున్న కిషన్‌రెడ్డి, పట్టభద్రుల స్థానంలో తమ అభ్యర్థి ప్రేమేందర్‌ను గెలిపించాలని కోరుతున్నారు. విద్యావంతులు, మేధావులు, ఉపాధ్యాయ, ఉద్యోగులు బీజేపీతో కలిసి రావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రాడ్యుయేట్స్‌ను తమవైపు తిప్పుకునేందుకు కిషన్‌రెడ్డి ప్రత్యేకంగా కార్యాచరణ అమల్లోకి తెచ్చినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఆయన స్వయంగా ఇప్పటికే ఒక పర్యాయం వరంగల్, యాదాద్రి జిల్లాల్లో పట్టభద్రుల సమావేశాల్లో పాల్గొన్నారు. ఆదివారం మాజీ మంత్రి ఈటల రాజేందర్ నల్లగొండ జిల్లాలో పర్యటించారు. గతంలో ఎమ్మెల్సీగా పనిచేసిన అనుభవమున్న పార్టీ సీనియర్‌నేత ఎన్.రాంచందర్‌రావు సైతం ఈ స్థానంలో అభ్యర్థి గెలుపునకు సలహాలు, సూచనలు ఇస్తూ, నాయకులను అప్రమత్తం చేస్తున్నారు. ఈ ఆరురోజుల పాటు విస్తృత స్థాయిలో సోషల్‌మీడియా ద్వారా, మరోవైపున టీవీ ఛానళ్లలో, ప్రత్యేకంగా గ్రాడ్యుయేట్ల సదస్సులు నిర్వహించడం ద్వారా బీజేపీకి అనుకూల వాతావరణం సృష్టించాలని, ప్రత్యర్థులకంటే మెరుగ్గా పోరాడి మొదటి ప్రాధాన్యత ఓట్లు సాధించాలనే పట్టుదలతో బీజేపీ నాయకులు ప్రచారం సాగిస్తున్నారు

# రైతులందరూ కూడా పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్ పంట వేసే విధంగా సకల చర్యలు తీసుకోవాలి

**- జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ**

**మహబూబాబాద్, మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆయిల్ పామ్ సాగు పెంచాలి...తేదీ.20.05.2024 నాడు అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, ఉద్యాన అధికారులతో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ కోర్స. అభిమన్యుడు, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి శ్రీ జినుగు మరియన్న సంయుక్తంగా సమీక్ష సమావేశం నిర్వహించి ఆయిల్ పామ్ సాగు చేయాలని, రైతులందరూ కూడా పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్ పంట వేసే విధంగా సకల చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారులను, ఉద్యాన అధికారులను, విస్తరణ అధికారులను సకల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ పంటతో స్థిరమైన ఆదాయం సుమారుగా ఎకరాకు ఒక లక్ష రూపాయలు వస్తుంది. ఈ విధంగా ఆదాయం నాలుగవ సంవత్సరము నుండి ముప్పై సంవత్సరాల వరకు వస్తుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీ లక్ష్మీనారాయణ, శ్రీ శోభన్ బాబు, శ్రీ రాజ నరేందర్ పాల్గొన్నారు.



# పోగొట్టుకున్న మొబైల్‌ను బాధితుడికి అప్పగింత



**గంగాధర, మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోతేదీ: 20.05-2024. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సిఈఐఆర్ టెక్నాలజీతో ఫోన్ స్వాధీనం చేసుకుని తిరిగి బాధితునికి అప్పగించిన గంగాధర సబ్ -ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గారు మరియు సిబ్బంది. బెజ్జంకి మండల్ కి చెందిన గదగొని రాకేష్ అనే అతను తన 30.000/- విలువగల రియల్మీ 11 ప్రో మొబైల్ ఫోనును తేదీ 14-01-2024 రోజున పోగొట్టుకున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన www.ceir.gov.in అనే వెబ్సైట్లో ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్‌ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశారు. వెంటనే ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం గంగాధర పోలీసులకు చేరింది. సమాచారం అందుకున్న పోలీసులు ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తికి గంగాధర పోలీస్ స్టేషన్‌లో ఈ రోజు తేది 20-05-2024 న అందచేసాము అని ఎస్సై కిరణ్ రెడ్డితెలిపినారు. మొబైల్ పోగొట్టుకున్న వ్యక్తి ఎస్ఐకి కృతజ్ఞతలు తెలిపారు.


# రేవ్ పార్టీలో నేను లేను: హీరో శ్రీకాంత్



**బెంగళూరు, మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** కర్నాటకలోని బెంగళూరు జరిగిన రేవ్ పార్టీలో తాను లేను అని హీరో శ్రీకాంత్ తెలిపాడు. రేవ్ పార్టీలో హీరో శ్రీకాంత్ ఉన్నాడని సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆయన స్పందించారు. రేవ్ పార్టీలు, పబ్‌లకు వెళ్లే వ్యక్తిని తాను కాదు అని, తప్పుడు కథనాలను నమ్మకండని, బెంగళూరు రేవ్ పార్టీలో దొరికిన అతనెవరో కానీ, కొంచెం తనలాగే ఉన్నాడని ఆయన పేర్కొన్నారు. అతడికి కాస్త గడ్డం ఉండడంతో పాటు ముఖం కవర్ చేసుకున్నాడని, తనలాగే ఉండడంతో తానే షాక్ గురయ్యానని చెప్పారు. తాను హైదరాబాద్‌లోని మా ఇంట్లోనే ఉన్నానని మీడియా ముందుకు వచ్చి శ్రీకాంత్ వివరణ ఇచ్చుకున్నాడు. రేవ్ పార్టీలో దొరికిన వ్యక్తి హీరో శ్రీకాంత్ లాగానే ఉన్నాడని తాము కూడా షాక్ గురయ్యామని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.ఆదివారం రాత్రి బెంగళూరు నగరంలోని ఎలక్ట్రానిక్ సిటి సమీపంలోని ఓ ఫామ్ హౌస్ లో రేవ్ పార్టీ జరుతున్న సమయంలో పోలీసుల దాడి చేసి వంద మందిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అరెస్టైన వారిలో టాలీవుడ్ నటులు ఉన్నట్టు సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే.

# ఛత్తీస్‌గఢ్‌లో రోడ్డు ప్రమాదం: 17 మంది మృతి

**రాయ్‌పూర్,మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఛత్తీస్ గఢ్ రాష్ట్రం కవార్ధా ప్రాంతంలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బహపనీ ప్రాంతంలో ప్రయాణికులతో వెళుతున్న వ్యాన్ బోల్తా పడడంతో 17 మంది దుర్మరణం చెందగా ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. వాహనదారుల సమాచారం మేరకు పోలీసులు, ఆరోగ్య సిబ్బంది అక్కడికి చేరుకొని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బైగా తెగకు చెందిన వ్యక్తులు బీడీ ఆకుల సేకరించడానికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వ్యాన్ 20 అడుగుల లోతులో పడిపోవడంతోనే మృతుల సంఖ్య పెరిగిందని సమాచారం.



# ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలి

**- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.కళావతి బాయి**



**మహబూబాబాద్, మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలకు విచ్చేయు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి పేర్కొన్నారు. ఈరోజు కంబాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఈదుల పూసల పల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరమును ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి సిబ్బందికి తగిన ఆదేశాలు సూచనలు చేయడం జరిగింది. 12 వారాల్లోపు గర్భిణీ స్త్రీలను నమోదు చేయాలని, గర్భిణీ స్త్రీలకు మొదటి, రెండు పరీక్షలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారితో చేయించాలని, మూడు నాలుగు పరీక్షలు జిల్లాలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో ఉన్న స్త్రీ వైద్య నిపుణుల తో చేయించుకునేల అవగాహన కల్పించాలని, సి- సెక్షన్ల ప్రసవాలను తగ్గించి, సాధారణ ప్రసవాల సంఖ్య పెంచే విదంగా ప్రజలలో అవగాహన కల్పించాలని, ఔట్ పేషెంట్ సేవలను మెరుగు పరుచాలని ఆమె తెలిపారు.ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర పరిధిలో జరుగుతున్న గర్భస్రావాల పైన నిఘా ఉంచాలని, ముఖ్యంగా ముందు కాన్పులో ఆడపిల్ల ఉండి మళ్లీ గర్భం ధరించి 14 వారాల తదుపరి గర్భస్రావం జరిగినట్లయితే అలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఉంచి జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా అసంక్రమిత వ్యాధులైన బీపీ,షుగర్, క్యాన్సర్ వ్యాధుల కొరకు 30 సంవత్సరములు పైబడిన వారిని స్క్రీనింగ్ చేసి అవసరమైన వారికి మందు లను అందించాలని , వ్యాధి నిరోధక టీకాలు 100% టార్గెట్ పూర్తిచేయాలని పేర్కొనడం జరిగింది.ఆర్.బి.ఎస్.కే వైద్యాధికారులు మరియు సిబ్బంది తమ యొక్క అడ్వాన్స్ టూర్ ప్రోగ్రాం ప్రకారం గా విధులు నిర్వహించాలని, లేని యెడల తగిన చర్యలు తీసుకుంటానని ఆమె హెచ్చరించారు. డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ కొప్పు ప్రసాద్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ సౌజన్య ఆరోగ్యకార్యకర్త గోవిందమ్మ, సరిత ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

**- ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు పటిష్ట చర్యలు చేపట్టాలి: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**





**మహబూబాబాద్, మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ నోడల్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాలు నందు అదనపు కలెక్టర్లు లోకల్ బాడీస్, రెవెన్యూ లెనిన్ వత్సల్ టొప్పో, డేవిడ్ లతో కలిసి సంబంధిత నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 4న నిర్వహించనున్న పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారి పోలింగ్ కేంద్రాల సంఖ్యను బట్టి ఓట్ల లెక్కింపు టేబుల్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఓట్ల లెక్కింపు సిబ్బందిని నియమించాలన్నారు. వారికి అవసరమైన శిక్షణ ఇవ్వాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు టేబుల్స్ ఏర్పాటు చేయాలన్నారు.అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్స్ వంటి మెటీరియల్ సిద్ధం చేయాలని మెటీరియల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారికి సూచించారు. ఓట్ల లెక్కింపు హాళ్లలో బారికేడింగ్ పనులు చేపట్టాలని, సిబ్బంది పోలింగ్ ఏజెంట్లు కౌంటింగ్ హాల్ లోనికి ప్రవేశ మార్గాలు, సూచికల బోర్డ్ లు ఏర్పాటు చేయాలని, పాత్రికేయుల కొరకు మీడియా సెంటర్ లో అవసరమైన చర్యలు చేపట్టాలని, కౌంటింగ్ సిబ్బంది వాహనాల పార్కింగ్ కు స్థలాన్ని పరిశీలించాలని,అధికారుల మొబైల్ ఫోన్స్ డిపాజిట్ కౌంటర్ ఏర్పాటు చేయాలన్నారు.మే.27 న జరగనున్న వరంగల్ -ఖమ్మం -నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉపఎన్నికల పోలింగ్ కు జిల్లాలోని 34,933 ఓటర్లకు గాను 36 పోలింగ్ స్టేషన్లలో అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని, సెక్టార్ అధికారులు ప్రతీ పోలింగ్ స్టేషన్ ను తనిఖీ చేయాలని ఏవైనా సమస్యలు ఉంటే త్వరగా పరిష్కరించాలని అన్నారు జిల్లాలో ఉన్న 58 బ్యాలెట్ బాక్స్ లను పోలింగ్ కు సిద్ధం చేయాలని, తొర్రూరు జెడ్.పి.హెచ్.ఎస్, మహబూబాబాద్ ఫాతీమా హైస్కూలు నందు ఏర్పాటు చేసే స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓ లు ఎల్.అలివేలు, నరసింహారావు,డిప్యూటీ సీ.ఈ.ఓ నర్మద, మత్స్య శాఖ అధికారిణి నాగవాణి, డి.ఏ.ఓ హరిప్రసాద్, సి.పి.ఓ సుబ్బారావు, డి.డి.గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, ఏ.డి.సర్వే ల్యాం డ్ అధికారి నరసింహమూర్తి, ఎం.ఆర్.ఓ లు సైదులు, భగవాన్ రెడ్డి, ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్ కుమార్,మాస్టర్ ట్రైనర్స్ రాములు, ప్రవీణ్, ఎన్నికల విభాగం సిబ్బంది గణేష్ , సందీప్, రంజిత్ పాల్గొన్నారు.

---

# కాంగ్రెస్‌వి బుజ్జగింపు రాజకీయాలు

**- అందుకే 370 అధికరణాన్ని రద్దు చేయలేదు**

**- పిఒకెను తిరిగి స్వాధీనం చేసుకుంటాం**

**- హర్యానా కర్నాల్ ర్యాలీలో అమిత్ షా**



**కర్నాల్,మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా సోమవారం కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక హోదాకు వీలు కల్పించిన 370 అధికరణాన్ని బుజ్జగింపు రాజకీయాల కోసమే కాంగ్రెస్ రద్దు చేయలేదని ఆయన ఆరోపించారు. హర్యానాలోని కర్నాల్‌లో ఒక ఎన్నికల ర్యాలీలో అమిత్ షా ప్రసంగిస్తూ, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పిఒకె) భారత్‌కు చెందుతుందని, 'మేము దానిని తిరిగి స్వాధీనం చేసుకుంటాం' అని పునరుద్ఘాటించారు. రామ మందిరం అంశంపై కూడా కాంగ్రెస్‌ను బిజెపి సీనియర్ నేత అమిత్ షా తూర్పారబట్టారు.పార్టీ మైనారిటీ వోటు బ్యాంక్‌ను సంతుష్టి పరచేందుకు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ వంటి ఆ పార్టీ అగ్ర నేతలు రామ మందిరం ప్రాణ ప్రతిష్ఠ ఉత్సవంలో పాల్గొనలేదని ఆయన ఆరోపించారు. కాశ్మీర్‌పై కాంగ్రెస్ తీరును అమిత్ షా ఆక్షేపిస్తూ, 'బుజ్జగింపు రాజకీయాల దృష్టానే వారు 370 అధికరణాన్ని రద్దు చేయలేదు' అని విమర్శించారు. జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదం పెచ్చుమీరుతున్నా ఆ అధికరణాన్ని కాంగ్రెస్ ఉపసంహరించలేదని హోమ్ శాఖ మంత్రి ఆరోపించారు. 'ప్రజలు అంతా నరేంద్ర మోడీజీని రెండవ పర్యాయం ప్రధానిని చేశారు. 2019 ఆగస్టు 5న ఆయన 370 అధికరణాన్ని రద్దు చేశారు. ఇప్పుడు కాశ్మీర్‌లో మన త్రివర్ణ పతాకం సగర్వంగా రెపరెపలాడుతుంది' అనిఆయన చెప్పారు. కర్నాల్ అసెంబ్లీ ఉప ఎన్నికలో పోటీ చేస్తున్న ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ, కర్నాల్ లోక్‌సభ సీటుకు పోటీ చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టార్ కూడా ర్యాలీలో పాల్గొన్నారు. అమిత్ షా సభికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, 'కాశ్మీర్ మనదేనా కాదాచెప్పండి. బాగా గట్టిగా చెప్పండి.మీ వాణి ఖర్గేను చేరాలి' అని అన్నారు. అమిత్ షా ఎఐసిసి అధ్యక్షునిపై విమర్శనాస్త్రాలు సంధిస్తూ, 'ఖర్గే సాహబ్ ! మీరు 80 ఏళ్లవారు. కానీ దేశాన్ని మీరు అర్థం చేసుకోలేదు. హర్యానా యువత తమ ప్రాణాన్ని కాశ్మీర్ కోసం ఇస్తారు' అని అన్నారు. రాజస్థాన్‌లో ర్యాలీలో రాష్ట్రాన్ని వేధిస్తున్న సమస్యలపై కాకుండా 370 అధికరణం రద్దు గురించి ప్రధాని ఎందుకు మాట్లాడారని ఎఐసిసి అధ్యక్షుడు ఇటీవల చేసిన వ్యాఖ్యను దృష్టిలో పెట్టుకుని అమిత్ షా ఆ వ్యాఖ్యలు చేశారు. రాజకీయ వివాదానికి దారి తీసిన కాంగ్రెస్ నేత మణిశంకర్ అయ్యర్ అణు బాంబు వ్యాఖ్యను కూడా హోమ్ శాఖ మంత్రి ఆక్షేపించారు. 'ఈ కర్నాల్ భూమిపై నుంచి రాహుల్ (గాంధీ) బాబాకు చెబుతున్నాను.చెవులు రిక్కించి వినండి. ఇది బిజెపి ప్రభుత్వం. పిఒకె భారత్‌కు చెందుతుంది. అది మనదిగానే ఉంటుంది. దానిని తిరిగి స్వాధీనం చేసుకుంటాం' అని స్పష్టం చేశారు. రామ మందిరం అంశాన్ని 70 ఏళ్ల పాటు తేల్చకుండా ఎందుకు అట్టిపెట్టారని కాంగ్రెస్‌ను, ముఖ్యంగా ఆ పార్టీ నేత బిఎస్ హూడాను అమిత్ షా ప్రశ్నించారు.

భారత్‌ను సుసంపన్న దేశాన్ని చేసినందుకు, దేశ ఆర్థిక వ్యవస్థను 11వ స్థానం నుంచి ఐదవ స్థానానికి తీసుకువచ్చినందుకు మోడీని కేంద్ర మంత్రి ఈ సందర్భంగా కొనియాడారు. మోడీ మూడవ హయాంలో దేశ ఆర్థిక వ్యవస్థమూడవ స్థానానికిచేరుతుందని అమిత్ షా జోస్యం చెప్పారు.

---

## ఆమె ఆఫీసుకు రావొద్దు.. ఆమెతో ఎవరూ మాట్లాడొద్దు..



**మహబూబాబాద్ జిల్లా, మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ కలెక్టరేట్‌లో 2017 నుంచి విద్యాశాఖలో అవుట్ సోర్సింగ్ అటెండర్‌గా పని చేస్తున్న పార్వతిని విధులకు రావొద్దంటూ డీఈఓ రామారావు హుకూం. రెన్యూవల్ కు సంబంధించిన ఫైల్ తిరస్కరించారంటున్న పార్వతి. ఇరవై రోజులుగా ఇదే తంతు నడుస్తోందని.. ఆఫీసులో కిందే కూర్చుంటున్నానని చెబుతున్న పార్వతి

## హెలికాప్టర్ కూలిన ఘటనలో ఇరాన్ అధ్యక్షుడి మృతి



**ఇరాన్, మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మృతి చెందారు. ఆదివారం ఆయన ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. అజార్ బైజాన్ సరిహద్దులోని బోలా సిటీ సమీపంలో వాతావారణం అనుకూలించకపోవడంతో అటవి ప్రాంతంలో కూలిపోయింది. దీంతో భద్రతా దళాలు హుటాహుటిన రంగంలోకి దిగాయి. ఇబ్రహీం ఆచూకీ కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టిన బలగాలు విమానా ప్రమాద స్థలాన్ని గుర్తించారు. అయితే, అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు. ఇబ్రహీం మృతి ప్రపంచ దేశాల నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.కాగా, ఇరాన్-అజర్‌బైజాన్ సరిహద్దుల్లో నిర్మించిన కిజ్ కలాసీ, ఖొదావరిన్ అనే రెండు డ్యాంలను అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలియేవ్‌తో కలిసి రైసీ ఆదివారం వాటిని ప్రారంభించారు. అనంతరం తిరిగి వెళ్తుండగా విమానం కుప్పకూలిపోయింది.

## రూ.30 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన పంచాయతీ కార్యదర్శి

**హైదరాబాద్,మే 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఓ ఇంటి నిర్మాణం కోసం రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా పంచాయతీ కార్యదర్శి, బిల్ కలెక్టర్‌ని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ ఆనంద్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నానాజీపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో హైదరాబాద్ నగరంలోని యాకత్‌పూర ప్రాంతానికి చెందిన భర్కత్ అలీ అనే వ్యక్తికి 500 గజాల ఫ్లాటు ఉన్నది.ఆ ఫ్లాటులో ఇంటి నిర్మాణంతో పాటు చుట్టు ప్రహరీ గోడ నిర్మాణం, ఇంటి నంబర్ ఇవ్వడానికి బాధితుడు నానాజీపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాధికా రెడ్డిని కలిశారు. ఇందుకు గాను 60వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితుడు చేసేదిలేక ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో డబ్బులు తీసుకుంటుండగా... కార్యదర్శి, కారోబార్‌లను రెడ్ హ్యాండ్ హ్యాండ్‌గా పట్టుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని డీఎస్పీ తెలిపారు.



# సర్జరీ కోసం లండన్‌కు ధోనీ..



భారత మాజీ కెప్టెన్ ధోనీ ఐపీఎల్ కెరీర్‌పై అభిమానుల్లో చర్చ నడుస్తోంది. చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్ చేరకపోవడంతో రాంచీకి వెళ్లిపోయిన ధోనీ అక్కడ బైక్ నడుపుతూ కనిపించాడు. అయితే.. ఈ సమయంలోనే ధోనీ గురించిన షాకింగ్ న్యూస్ ఒకటి మీడియాలో చక్కర్లు కొడుతోంది. కండరాల చీలిక కారణంగా ధోనీ త్వరలోనే లండన్ వెళ్లనున్నాడని, అక్కడే సర్జరీ చేయించుకుంటాడనే వార్త అవుతోంది. అయితే.. ఈ విషయాన్ని అటు తాలాగానీ, సీఎస్కేగానీ అధికారికంగా వెల్లడించలేదు. ఐపీఎల్ సందర్భంగా ధోనీ కండరాల చీలికతో బాధపడ్డాడు. వైజాగ్‌లో మ్యాచ్ తర్వాత కాలికి ఐస్ ప్యాక్ పెట్టుకొని కనిపించాడు. అయినా సరే గాయాన్ని లెక్కచేయకుండా జట్టు కోసం బరిలోకి దిగాడు. 'సీఎస్కే ప్లే ఆఫ్స్ నుంచి వైదొలగడంతో చికిత్స కోసం ధోనీ త్వరలోనే లండన్‌లో వెళ్లేందుకు సిద్ధమవుతున్నాడు. అక్కడే అతడు సర్జరీ చేయించుకోనున్నాడు. ప్రస్తుతానికి అతడు పూర్తిగా ఫిట్‌గా లేడు. సర్జరీ తర్వాత ధోనీ తన భవిష్యత్‌పై ఓ నిర్ణయానికి రానున్నాడు. ఆపరేషన్ అనంతరం మహీ కోలుకునేందుకు కనీసం ఐదు నుంచి ఆరు నెలలు పట్టనుంది' అని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

## బ్యాటు గాల్లో.. బంతి వికెట్లపై.. వీడియో వైరల్



క్రికెట్‌లో కొందరు బ్యాటర్లు విచిత్రంగా ఔట్ అవుతుంటారు. నిరుడు వన్డే వరల్డ్ కప్‌లో శ్రీలంక ఆల్‌రౌండర్ ఎంజెలో మాథ్యూస్ 'టైమ్డ్ ఔట్'గా వెనుదిరిగి వార్తల్లో నిలిచాడు. తాజాగా ఓ బ్యాటర్ ఆశ్చర్యకరరీతిలో వెనుదిరిగాడు. కౌంటీ చాంపియన్‌షిప్‌లో భాగంగా డెర్బిషైర్, నార్తంప్టన్‌షైర్ జట్ల మధ్య మ్యాచ్‌లో ఈ సంఘటన జరిగింది. నార్తంప్టన్‌షైర్ ఓపెనర్ రికార్డో వస్కొన్సెలోస్(41) అర్ధ సెంచరీకి చేరువైన వేళ ప్రత్యర్థి కెప్టెన్ అఫ్ స్పిన్నర్‌ను రంగంలోకి దింపాడు.అంతే.. ఫ్రంట్‌ఫుట్ వచ్చిన రికార్డో బంతిని అమాంతం స్టాండ్స్‌లోకి పంపిద్దామనుకున్నాడు. కానీ, అనూహ్యంగా అతడి చేతుల్లోంచి బ్యాట్ జారిపోయి గాల్లో ఎగురుతూ కొంత దూరంలో పడింది. అంతే.. బంతి నేరుగా వెళ్లి వికెట్లను గిరాటేసింది.

## రిలే చాంపియన్‌షిప్స్‌లో పసిడి.. చరిత్ర సృష్టించిన భారత బృందం



భారత మిక్స్‌డ్ రీలే బృందం చరిత్ర సృష్టించింది. బ్యాంకాక్‌లో జరిగిన ఆసియన్ రీలే చాంపియన్‌షిప్స్‌లో జాతీయ రికార్డు బద్దలు కొడుతూ పసిడి వెలుగులు విరజిమ్మింది. మహమ్మద్ అజ్మల్, జ్యోతికా శ్రీ దండి, అమొల్ జాకబ్, సుబా వెంకటేశన్‌లతో కూడిన బృందం సోమవారం జరిగిన ఫైనల్లో అదరగొట్టింది.స్వర్ణం పతకమే లక్ష్యంగా పెట్టుకున్న రీలే సభ్యులు 4ఐ400 మీటర్ల పరుగును 3:14.12 నిమిషాల్లోనే పూర్తి చేసి విజేతగా నిలిచింది. నిరుడు ఆసియా గేమ్స్‌లో 3:14.34 నిమిషాలతో నెలకొల్పిన రికార్డును అజ్మల్ బృందం బ్రేక్ చేసింది. అయితే.. భారత జట్టుకు ప్యారిస్ ఒలింపిక్స్ బెర్తు మాత్రం దక్కలేదు.

## ఆస్ట్రేలియా స్క్వాడ్‌లో యువకెరటం.. ఆల్‌రౌండర్‌గా అతడేనా..?



ఐపీఎల్ పదిహేడో సీజన్ సంగ్రామం ముగిసి వారంలోనే టీ20 వరల్డ్ కప్ షురూ కానుంది. ఈ మెగా టోర్నీ కోసం ఇప్పటికే అన్ని జట్లు స్క్వాడ్‌ను ప్రటించాయి. అయితే.. మాజీ చాంపియన్ ఆస్ట్రేలియాఅనూహ్యంగా తమ బృందంలో మార్పులకు తెర తీసింది. ఐపీఎల్ పదిహేడో సీజన్‌లో దంచికొట్టిన యువకెరటం జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్‌కు ట్రావెల్ రిజర్వ్‌గా చోటు కల్పించనుంది. ఆల్‌రౌండర్ మాథ్యూ షార్ట్ సైతం 17వ ఆటగాడిగా ఎంపికయ్యే చాన్స్ ఉందని సమాచారం.ప్రపంచంలోనే మేటి జట్టు అయిన ఆసీస్ మూడు ఫార్మాట్లలో ఐసీసీ ట్రోఫీలు నెగ్గింది. 2021లో అరోన్ ఫించ్ సారథ్యంలో పొట్టి ట్రోఫీని తన్నుకుపోయిన ఆసీస్ రెండో టైటిల్ వేటకు కాచుకొని ఉంది. వరల్డ్ కప్ హీరో మిచెల్ మార్ష్ నేతృత్వంలోని బలమైన బృందాన్నే సెలెక్టర్లు ఎంపిక చేశారు.అయితే.. ఆ 15 మంది జాబితాలో ఫ్రేజర్ పేరు లేకపోవడం క్రికెట్ పండితులను ఆశ్చర్యానికి గురి చేసింది. టాపార్డర్‌లో భయం లేకుండా ఆడే ఈ చిచ్చరపిడుగును తీసుకోవాల్సిందేననే డిమాండ్‌లు వినిపించాయి. దాంతో ఎట్టకేలకు తమ పొరపాటును గ్రహించిన సెలెక్టర్లు ఫ్రేజర్‌తో పాటు విధ్వంసక ఆల్‌రౌండర్ షార్ట్‌ను ట్రావెల్ రిజర్వ్‌లుగా తీసుకునేందుకు సిద్ధమయ్యారు. పదిహేడో సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ఫ్రేజర్ దంచికొట్టాడు. ఈ డేరింగ్ హిట్టర్ 14 ఇన్నింగ్స్‌ల్లోనే 4 హాఫ్ సెంచరీలతో 330 రన్స్ సాధించాడు. మరోవైపు షార్ట్ బిగ్‌బాష్ లీగ్‌లో అద్భుతంగా రాణించాడు.

## రోహిత్ మాటల్ని రికార్డు చేయలే.. స్టార్ స్పోర్ట్స్ వాదన నిజమేనా..?

ఐపీఎల్ పదిహేడో సీజన్ అందరికీ ఎలా ఉన్నా ముంబై ఇండియన్స్ మాజీ సారథి రోహిత్ శర్మ కెరీర్‌ను మాత్రం ప్రశ్నార్థకంలో పడేసింది. అసలే కెప్టెన్ నుంచి ఆటగాడిగా పరిమితమైన హిట్‌మ్యాన్‌ను ఒక వీడియో చిక్కుల్లో పడేసింది. తాను రికార్డు చేయవద్దని కోరినప్పటికీ స్టార్ స్పోర్ట్స్ వినలేదని, తన గోప్యతను దెబ్బతీసేందుకు ప్రయత్నించారని రోహిత్ ఆరోపించాడు. అయితే.. సంస్థ స్టార్ స్పోర్ట్స్ మాత్రం తామే ఏమీ ఉద్దేశపూర్వకంగా ఆ వీడియో రికార్డు చేయలేదని క్లారిటీ ఇచ్చింది.'సీనియర్ ఆటగాడైన రోహిత్ తన స్నేహితులతో సంభాషిస్తూ మా కంట పడ్డాడు. దాంతో, అతడి వైపు కెమెరా తిప్పాం. అంతేతప్ప రోహిత్ మాటల్ని ప్రత్యేకంగా మేము రికార్డు చేయలేదు. అతడి గోప్యతకు భంగం కలిగించలేదు' అని స్టార్ స్పోర్ట్స్ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. మరి.. ఇప్పుడు రోహిత్ ఎలా స్పందిస్తాడో చూడాలి.



## తొలిసారి వరల్డ్ కప్ బెర్తు.. కెనడా కుర్రాళ్లు సత్తా చాటేనా..?



ప్రతిష్ఠాత్మక టీ20 వరల్డ్ కప్ పోటీలకు ఇంకా పది రోజులే ఉంది. ఇప్పటికే దాదాపు అన్ని జట్లు తుది స్క్వాడ్‌ను ప్రకటిం చేశాయి. తాజాగా మొదటిసారి పొట్టి వరల్డ్ కప్ ఆడబోతున్న కెనడా సైతం తుది స్క్వాడ్‌ను ప్రకటించింది. సోమవారం ఆదేశ క్రికెట్ బోర్డు సాద్ బిన్ జాఫర్ కెప్టెన్‌గా 15మందితో కూడిన బృందాన్నిఎంపికచేసింది. ఈ మోగా టోర్నీలో సీనియర్ల కంటే కుర్రాళ్లపైనే సెలెక్టర్లు నమ్మకం పెట్టుకున్నారు. అందుకనే కాబోలు తుది బృందంలోని 10 మంది 30 ఏండ్ల వయసులోపు వాళ్లు కాగా.. మిగతా ఐదుగురు 35 ఏండ్లు పైబడ్డవాళ్లు. స్పిన్ ఆల్‌రౌండర్ అయిన సాద్ బిన్ నేతృత్వంలో కుర్రాళ్లు సత్తా చాటేందుకు ఉవ్విళ్లూరుతున్నారు.

## అభిమానులకు గుడ్‌న్యూస్.. ఆ మ్యాచ్ టికెట్ పైసలు వాపస్

ఐపీఎల్ పదిహేడో సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ చేజేతులా క్వాలిఫయర్ 1లో ఆడే చాన్స్ కోల్పోయింది. వరుసగా నాలుగు ఓటములతో నిరాశపరిచిన రాజస్థాన్‌కు 'ప్లే ఆఫ్స్' చేరిన సంతోషం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో రాజస్థాన్ ఫ్రాంచైజీ అభిమానులకు గుడ్‌న్యూస్ చెప్పింది. వర్షం కారణంగా రద్దయిన 'గువాహటి' మ్యాచ్ టికెట్ల పైసల్ని వాపస్ చేస్తున్నట్టు ప్రకటిచింది. దాంతో, 'హమ్మయ్యా.. మన పైసలు మనకు వస్తున్నయ్' అంటూ ఫ్యాన్స్ మస్త్ ఖుషీ అవుతున్నారు.పదిహేడో సీజన్ ఆరంభంలో అదరగొట్టిన రాజస్థాన్ ఆ తర్వాత డీలా పడింది. వరుసగా నాలుగు మ్యాచుల్లో ఓడి టాప్ 3కి పరిమితమైంది. ఇక చివరిదైన లీగ్ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై గెలవాలనుకున్న సంజూ సేనకు వరుణుడు షాకిచ్చాడు. దాదాపు మూడున్నర గంటల తర్వాత టాస్ వేసి 7 ఓవర్ల మ్యాచ్ ఉంటుందని అంపైర్లు చెప్పిన కాసేపటికే వాన అందుకుంది.



# 'ప్లే ఆఫ్స్'లో జోరు సాగేనా.. రెండో టైటిల్ సొంతమయ్యేనా..?

ఐపీఎల్ పదిహేడో సీజన్‌లో 'ట్రెండ్ సెట్టర్'గా నిలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ రెండో టైటిల్‌పై గురి పెట్టింది. గత పన్నెండు సీజన్లలో ఏడోసారి ప్లే ఆఫ్స్ బరిలో నిలిచిన ఆరెంజ్ ఆర్మీ ఈసారి కప్పుతోనే తిరిగి రావాలనే కసితో ఉంది. ప్యాట్ కమిన్స్ సారథ్యంలో ప్రత్యర్థులను బెంబేలిత్తిస్తున్న హైదరాబాద్ క్వాలిఫయర్ 1 ఫైట్‌కు సిద్ధమవుతోంది. అహ్మదాబాద్‌లో మే 21న టేబుల్ టాపర్ కోల్‌కతా నైట్ రైడర్స్‌తో ఆరెంజ్ ఆర్మీ అమీతుమీ తేల్చుకోనుంది. లీగ్ దశలో కోల్‌కతా చేతిలో ఓటమికి ప్రతీకారం తీర్చుకునే చాన్స్ ఇప్పుడు హైదరాబాద్‌కు వచ్చేసింది.సన్‌రైజర్స్ జట్టు 2013లో తొలిసారి 'ప్లే ఆఫ్స్'లో అడుగుపెట్టింది. ఆ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఓటమిపాలైంది. డేవిడ్ వార్నర్ నేతృత్వంలో 2016లో మరోసారి ప్లే ఆఫ్స్ బెర్తు దక్కించుకుంది. అప్పుడు ఎలిమినేటర్‌లో కోల్‌కతాను, క్వాలిఫయర్ 2లో గుజరాత్ లయన్స్‌ను చిత్తు చేసిన హైదరాబాద్.. ఫైనల్లో ఆర్సీబీకి చెక్ పెట్టి తొలిసారి చాంపియన్‌గా అవతరించింది.**ఢిల్లీ జోరుకు తలొంచి...** ఆ మరుసటి ఏడాది ఎలిమినేటర్‌లో కోల్‌కతా చేతిలో కంగుతిన్న హైదరాబాద్ ఇంటిదారి పట్టింది. 2018లో ప్లే ఆఫ్స్ చేరినా క్వాలిఫయర్ 1లో చెన్నైదే పైచేయి అయింది. ఇక క్వాలిఫయర్ 2లో కోల్‌కతాను చిత్తు చేసిన సన్‌రైజర్స్ ఫైనల్లో తేలిపోయింది. ధోనీ సారథ్యంలోని సీఎస్కే ధాటికి నిలవలేక ట్రోఫీని చేజార్చుకుంది.ఇక 2019లో జరిగిన ఎలిమినేటర్ పోరులో ఢిల్లీ క్యాపిటల్స్ జయకేతనం ఎగురవేసింది. 2020లోనూ ప్లే ఆఫ్స్ చేరిన సన్‌రైజర్స్ ఎలిమినేటర్ మ్యాచ్‌లో బెంగళూరును 6 వికెట్ల తేడాతో ఓడించి ట్రోఫీపై ఆశలు రేపింది. కానీ, క్వాలిఫయర్ 2లో ఢిల్లీ జోరుకు తలొంచి ఇంటిదారి పట్టింది. **ఇప్పుడు కొట్టకుంటే..?...** పదిహేడో సీజన్‌లో కమిన్స్ సారథిగా రావడంతో.. ట్రావిస్ హెడ్ ఇన్నింగ్స్ ఆరంభించడం సన్‌రైజర్స్ ఆటనే మార్చేశాయి. ఓపెనింగ్ జోడీ హెడ్, అభిషేక్ శర్మల విధ్వంసానికి తెగబడుంతుంటే.. మిడిలార్డర్‌లో హెన్రిచ్ క్లాసెన్, మర్క్‌రమ్, అబ్దుల్ సమద్, తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డిలు దంచేస్తున్నారు. దాంతో 20 రోజుల వ్యవధిలోనే హైదరాబాద్ ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్కోర్‌ను తిరగరాసింది. 200 ప్లస్ కడితే ఆరెంజ్ ఆర్మీ ఛేజింగ్ చేయలేదనే ముద్రను ఆఖరి లీగ్ మ్యాచ్‌తో చెరిపేసకుంది. ఉప్పల్ స్టేడియంలో పంజాబ్ కింగ్స్ నిర్దేశించిన 215 పరుగుల లక్ష్యాన్ని మరో ఐదు బంతులుండగానే కమిన్స్ సేన ఊదేసింది. టాపార్డర్, మిడిలార్డర్ భీకర ఫామ్‌లో ఉన్న హైదరాబాద్ క్వాలిఫయర్ 1లో కోల్‌కతాను ఓడించి ఫైనల్‌కు దూసుకెళ్లే చాన్స్ ఉంది. టాప్ గేర్‌లో ఉన్న కమిన్స్ బృందం కప్పు కొట్టకుంటే ఐపీఎల్ రికార్డులు బద్ధలు కొట్టి లాభం ఉండదని ఫ్యాన్స్ అనుకుంటున్నారు.





# మీ మద్దతుకు ధన్యవాదాలు.. జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందేశం

తెలుగు రాష్ట్రాలతోపాటు గ్లోబల్ వైడ్‌గా జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలను అభిమానులు, ఫాలోవర్లు ఘనంగా సెలబ్రేట్ చేస్తున్నారని తెలిసిందే. తనపై అమితమైన ప్రేమ చూపిస్తూ బర్త్ డే విషెస్ చెబుతున్న ప్రతీ ఒక్కరికి తారక్ ధన్యవాదాలు తెలియజేశాడు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ సందేశాన్ని పోస్ట్ చేశాడు.ప్రియమైన అభిమానులకు కృతజ్ఞతలు. నా మొదటి రోజు ప్రయాణం నుంచి మీరందిస్తున్న మద్దతు, అపరిమితమైన ప్రేమకు ధన్యవాదాలు. దేవర ఫస్ట్ సాంగ్‌పై మీరు చూపిస్తున్న ఆదరణ అత్యున్నతమైనది. నాకు అమూల్యమైన శుభాకాంక్షలు తెలియజేసిన నా స్నేహితులు, శ్రేయోభిలాషులు, కుటుంబసభ్యులు, ఇండస్ట్రీ ప్రముఖులకు హృదయపూర్వక కృతజ్ఞతలు.. అని ట్వీట్ చేశాడు.తారక్ ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలో దేవర సినిమాతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. మరోవైపు అయాన్ ముఖర్జీ డైరెక్షన్‌లో వార్ 2 కూడా చేస్తున్నాడు.



# పింక్ డ్రెస్‌లో జాన్వీకపూర్.. ట్రెండింగ్‌లో స్టిల్స్

ధడక్ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై హీరోయిన్‌గా మెరిసింది జాన్వీకపూర్ . దివంగత అలనాటి అందాల తార శ్రీదేవి కూతురుగా డెబ్యూ ఇచ్చి ఇండస్ట్రీలో తనకంటూ స్పెషల్ ఇమేజ్‌ను క్రియేట్ చేసుకునే పనిలో బిజీగా ఉంది. తల్లి బాటలో పయనిస్తూ టాలీవుడ్‌లో కూడా దేవర సినిమాలో తన అందం, అభినయంతో అందరికీ వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతోంది.తాజాగా ఈ భామ లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా నేడు ముంబైలోని పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కు వినియోగించుకుంది. పింక్ పంజాబీ డ్రెస్‌లో ఓ వైపు ఎన్నికల గుర్తింపు కార్డును చేతిలో పట్టుకొని.. మరోవైపు ఓటు వేశానని చిరునవ్వు చిందిస్తూ జాన్వీకపూర్ దిగిన ఫొటోలు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి.



# ఛాన్స్ కొట్టేసింది.. ఆ పాత్ర రష్మిక మాత్రమే..

భాషలకు అతీతంగా ఇటు దక్షిణాదిలో అటు బాలీవుడ్‌లో సినిమాలు చేస్తూ.. దేశవ్యాప్తంగా అభిమానుల్ని సంపాదించుకుంటూ.. సూపర్‌స్టార్‌గా అవతరించింది రష్మిక. ప్రస్తుతం ఆమె చేతిలో ఉన్నవన్నీ క్రేజీ ప్రాజెక్టులే. అల్లు అర్జున్ 'పుష్ప2', ధనుష్ 'కుబేర'లతోపాటు బాలీవుడ్‌లో రెండు క్రేజీ సినిమాలకు కమిట్ అయ్యింది రష్మిక. ఎంత బిజీగా ఉన్నా మంచి అవకాశం వస్తే మాత్రం డేట్స్ అడ్జస్ట్ చేసుకొనైనా ఆ సినిమా చేసేయడం రష్మిక స్టైల్.అందుకే ఆమె దగ్గరకి వచ్చిన మంచి పాత్రలు వెనక్కి వెళ్లవ్. రీసెంట్‌గా అలాంటి మరో మంచి అవకాశమే నేషనల్ క్రష్‌ని పలకరించింది. తమిళ స్టార్ హీరో శివకార్తికేయన్ కథానాయకుడిగా శిబిచక్రవర్తి దర్శకత్వంలో రూపొందనున్న సినిమాలో ఛాన్స్ కొట్టేసింది రష్మిక. ఇది రష్మిక మాత్రమే చేయగలిగిన పాత్ర అని, అందుకే ఆమెను కలిశామని దర్శకుడు శిబిచక్రవర్తి చెబుతున్నారు. హిట్ సినిమాల్లో నటించడం, గొప్ప పాత్రలతో మెప్పించడం అందరికీ సాధ్యంకాదు. అందుకే రష్మిక లక్కీ.



# పాయల్ రాజ్‌పుత్‌కు వేధింపులు.. లీగల్ యాక్షన్‌కు ప్లాన్..!

ఆర్ఎక్స్ 100 సినిమాతో టాలీవుడ్ బాక్సాఫీస్‌ను షేక్ చేసింది పాయల్ రాజ్‌పుత్ . ఆ తర్వాత పలు సినిమాల్లో నటించినా ఆశించిన స్థాయిలో సక్సెస్ అందుకోలేకపోయింది. మళ్లీ చాలా కాలం తర్వాత ఆర్ఎక్స్ 100 డైరెక్టర్ అజయ్ భూపతి డైరెక్షన్‌లో తెరకెక్కిన మంగళవారం సినిమాతో సూపర్ బ్రేక్ అందుకుంది. అయితే నిర్మాతల నుంచి వేధింపులు ఎదురవుతున్నాయంటూ ఓ వార్తను షేర్ చేసి.. అందరినీ షాక్‌కు గురిచేసింది పాయల్ రాజ్‌పుత్.ఇంతకీ విషమేంటనుకుంటున్నారా..? పాయల్ రాజ్‌పుత్ రక్షణ టైటిల్‌తో నటించిన సినిమానే ఈ వేధింపులకు కారణం. ఇదే విషయాన్ని సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది పాయల్ రాజ్‌పుత్. 2019-2020లో రక్షణ సినిమా షూట్ చేశారు. ఈ మూవీ ఒరిజినల్ టైటిల్ 5. విడుదల ఆలస్యమైంది. ఇప్పుడు వాళ్లు (నిర్మాతలు) నా పెండింగ్ బకాయిలను చెల్లించకుండానే ప్రమోషనల్ క్యాంపెయిన్‌లో పాల్గొనాలని ఒత్తిడి చేస్తూ.. లాభాలు పొందాలని చూస్తున్నారు.ముందుగా తీసుకున్న కమిట్‌మెంట్స్ కారణంగా నేను అందుబాటులో లేనని నా టీం నిర్మాతలకు తెలియజేసింది. కానీ వాళ్లు తెలుగు సినీ పరిశ్రమ నుంచి నన్ను నిషేధించాలని చూస్తున్నారు. నా రెమ్యునరేషన్‌ను సెటిల్ చేయకుండానే.. నా అనుమతి లేకుండా సినిమా విడుదల చేసేందుకు ప్రయత్నిస్తున్నారని.. దీనిపై మేము న్యాయపరంగా చర్యలు తీసుకోవాలనుకుంటున్నామని పోస్ట్ చేసింది. పాయల్ రాజ్‌పుత్ ప్రస్తుతం తమిళంలో గోల్‌మాల్, ఏంజెల్ తెలుగులో కిరాతక చిత్రాల్లో నటిస్తోంది.